తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :363 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 20 శుక్రవారం జూన్ 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



బనకచర్లపై పక్కదోవ పట్టించేలా

## మాట్లాడుతారా

- బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా - దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా - సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

మిగతా 2 లో

కేబినేట్ నిర్ణయించకుండా పనులు

## చేపడతారా



- సిఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా - కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది - ప్రాజెక్టులు కట్టడం వేరు..అవినీతి చోటు చేసుకోవడం వేరు - అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం - సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య

మిగతా 2 లో

హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం

76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం

కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి

బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు



మెట్రో రెండోదశకు

## అనుమతించండి



మిగతా 2 లో



## మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు

21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు

మిగతా 2 లో

## వేగంగా రైతుభరోసా నిధుల బదిలీ

రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ

62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు



హైదరాబాద్,జూన్19(తెలుగు వెలుగు):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. అయితే, 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా సీఎం రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో 6,405 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. గురువారం సాయంత్రం నాటి వరకు రాష్ట్రంలో ఐదు ఎకరాల్లోపూ భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి. ఇక, ఇప్పటి వరకు మొత్తం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమైనట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. మొత్తం ఒక కోటి ఆరు లక్షల (1.06 కోట్లు) ఎకరాల భూములకు పెట్టుబడి సాయం అందింది. ఒక ఎకరంలోపు 24.22 లక్షల మంది రైతులు, రెండెకరాల లోపు 17.02 లక్షల మంది, మూడు ఎకరాల లోపు 10.45 లక్షల మంది, 4 ఎకరాల లోపు 6.33 లక్షల మంది, 5 ఎకరాల లోపు 4.43 లక్షల మంది ఇప్పటి వరకు రైతు భరోసా పథకం ద్వారా లబి&ధ పొందారు. వానాకాలం పంటలకు సరైన అదునులో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం తమ ఖాతాల్లో జమ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను వేగంగా చెల్లింపులు చేస్తున్న తీరు కొత్త రికార్డు నెలకొల్పింది.

## బలమైన ఈదురుగాలులతో..

### మూడురోజులు తెలంగాణలో వానలు..!



తెలంగాణలో రాగల మూడురోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ విభాగం పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్,ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా



ఏర్పాట్లను పరిశీలించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,జూన్19(తెలుగు వెలుగు):

అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు మరియు బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి.

మిగతా 2 లో

మిగతా 2 లో



బనకచర్ల ప్రాజెక్టు అంశంలో

## అభ్యంతరాలను వివరించాం

పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు

కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్

తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్ళీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమీషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యయహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది

## బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,జూన్19(తెలుగు వెలుగు):** ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొంతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బోడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. ÷శివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పొగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింద్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,జూన్19(తెలుగు వెలుగు):** సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తునామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు. కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అయితే, మొదట పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ప్రాజెక్టులు కట్టడం తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్ మెంట్‌లో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు.ఇక, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత- చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టైనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమిషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్స్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.

## మెట్రో రెండోదశకు అనుమతించండి

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జూన్19(తెలుగు వెలుగు):** మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండి ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలలాతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ ÷-లబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

మొదటిపేజీ తరువాయి

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

**న్యూఢిల్లీ,జూన్19(తెలుగు వెలుగు):** బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జూన్19(తెలుగు వెలుగు)** :భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ప్రధాని కార్యాలయం ప్రకటించింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలుపంచుకోనున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు. 21వ తేదీన ఉదయం 6.30గంటలకు యోగా అనంతరం మోదీ ప్రసంగించనున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించే యోగా కార్యక్రమానికి సామాన్య ప్రజలతో కలిసి మోదీ పాల్గొంటారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతారని ప్రధాని కార్యాలయం తెలిపింది.

## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, భద్రత, సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు. 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు జరగబోతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రభుత్వాల తరపున దేశంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం.. విశాఖపట్నం వేదికగా యోగా కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అయితే, 24 గంటల కౌన్ డౌన్ పేరుతో శుక్రవారం ఉదయం యోగ పండుగ నిర్వహిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు, సినీ హీరోలు, సినీ తారలు, యోగ గురువులు పాల్గొంటారని చెప్పుకొచ్చారు. మైదానంలోయోగా ఎగ్జిబిషన్ ఉంటుంది.. ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు యోగా కార్యక్రమం ఉంటుంది.. నగర ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యాక్రమంలో పాల్గొనాలని కోరారు. మన దైనందిన జీవితంలో యోగా చాలా ముఖ్యమైంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.

# ఈనెల 22న సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్ లో నిర్వహించే సంకల్ప సభను జయప్రదం చేయండి...





## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఈనెల 22న సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్ లో నిర్వహించే సంకల్ప సభ కు బిజెపి నేతలు భారీగా తరలి వెళ్లాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం రాబోయే 2047 వికాసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలుగా దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ఎన్నో సేవలు చేసుకున్న అమృతకాలం విజయవంతంగా పూర్తిచేసు కున్న సందర్భంగా కూకట్పల్లి బిజెపి నాయకులు వేడుకలు నిర్వహించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యునిగా ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రజల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు చారిత్రాత్మకమైన నిర్ణయాలతో దేశాన్ని విశ్వగురువుగా చేసే ప్రయత్నంలో నియోజకవర్గంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సమస్యలను పరిష్కరించి తలలో నాలుకగా ప్రజలకు అండగా నిలుస్తున్న ఈటల రాజేందర్ కి మద్దతు తెలుపుతూ భాగస్వామ్యం అయ్యేందుకు ఈనెల 22న ఆదివారం ఉదయం 11.00 గంటలకు సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్ నందు నిర్వహించే సంకల్ప సభ లో పాల్గొనవాల్సిందిగా కోరుతూ వడ్డేపల్లి రాజేశ్వరరావు బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రజాసంఘాలను కాలనీ సంక్షేమ సంఘాలను కుల సంఘాలను కలిసి ఆహ్వాన పత్రికలను ఇచ్చి సంకల్ప సభలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ గౌడ్, డివిజన్ నాయకులు ఎమ్.ఎస్.రెడ్డి, భగవంత్ రెడ్డి, వేణు గోపాల్, వెంకటరమణ, కళ్యాణ్, సూరిబాబు, గుప్త, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు 2500 ఎప్పుడు ఇస్తారు

## రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి

## బుద్దుల జంగయ్య ప్రశ్న



కేశంపేట మండల పరిధిలోని నిడ్దవెల్లి గ్రామం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల స్థాయి సమావేశం మండల నాయకులు లాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇంటి ఖర్చులకోసం ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పాలక కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ హామీని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు ఇప్పటికే 6 గ్యారంటీలు సక్రమంగా అమలు కాక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 2500 హామీ హామిగానే మిగిలిందని అది ఎప్పుడు అమలు పరుస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు సాధ్యంగాని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం నేడు ఖజానాలో డబ్బుల్లేవని ప్రజల ముందు చెప్పడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ హామీ కూడ నత్త నడకనే అమలవుతుంది తప్ప హటాహసంగా అభివృద్ధి పదంలో ఏ ఒక్క హామీ అమలవుతలేదని ఆయన విమర్శించారు వెంటనే 2500 రూపాయలు పేద మహిళల అకౌంట్లో వెయ్యాలని లేనియెడల పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు నరేంద్ర మోడీ బిజెపిప్రభుత్వం వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలను విస్మరిస్తున్నారని ఉపాధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ నేటికీ రాకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పనిలో భాగంగా హరితహారం పేరా రోడ్ల పొంటి మొక్కలు నాటుతున్నారు కానీ పోదేన లేక చాలావరకు మొక్కలు చనిపోతా ఉన్నాయి. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్టుగా ఉందని చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే పెట్టిన మొక్కలు ఔటికి పోదెన ఉంటే నేడు పెద్ద చెట్లుగా మారి నీడనిచేవని ఆ పని ఎందుకు చేయలేకపోతున్నారు ప్రభుత్వం అధికారులు సమాధానం చెప్పాలని అడిగారు ఉపాధి హామీ నిధులను దారి మళ్లించి హరితహారానికి నర్సరీలకు కేటాయింపులు చేసి ఖర్చు చేస్తున్నారని పని చేసిన పస్తులు ఉంటున్న ఉపాదిహామి కూలీలకు కూలి డబ్బులు మాత్రం రావడం లేదని అన్నారు ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల 85 వేల కోట్ల రూపాయలు కేటాయించి 200 రోజులు పనులు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ 700 ఇవ్వాలని ఆయన కేంద్ర బిజెపినరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా వై దామోదర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా లాలయ్య ఉపాధ్యక్షులుగా జయమ్మ చేన్నమ్మ కార్యదర్శులుగా మల్లేష్ శంకర్ కోశాధికారిగా లక్ష్మమ్మలతో పాటు కమిటీ సభ్యులుగా మరో 7 మందిని ఎన్నుకోవడం జరిగింది అని ఆయన తెలిపారు..

# తెలంగాణ అభివృద్ధిలో కేంద్రానిదే పై చేయి

**గత 11 ఏళ్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు 'నామ్ కే వాస్తే' దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ పాలనపై లేదు**

**11 ఏళ్లలో కేంద్రం అద్భుతాలు చేసింది**

**కొందుర్గులో రచ్చబండ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ఘాటు వ్యాఖ్యలు**



ఈరోజు కొందుర్గు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నరేంద్ర మోడీ 11 సంవత్సరాల అమృతకాల సుపరిపాలనను ప్రజలకు తెలియజేసేందుకు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య గారు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 11 సంవత్సరాల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశానికి అనేక రకాలైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి దేశానికి స్వర్ణ యుగాన్ని తెచ్చింది అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వము కీలక పాత్ర పోషిస్తుందని, గత 11 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కాంగ్రెస్లు దోచుకోవడమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తూ 'నామ్ కే వాస్తే'గా నడుస్తున్నాయని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల లో ఎవరు ఊహించని విధంగా దేశంలో అద్భుతమైన సుపరిపాలనను అందించి దేశాన్ని వికసిత భారత్ గా మలిచేందుకు అనేక రకాలైన చట్టాలను తయారు చేసిందని అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద 12 కోట్ల టాయిలెట్ల నిర్మాణము, ఉజ్వల పథకం కింద 10 కోట్ల ఉచిత సిలిండర్ పంపిణీ, ఉచిత బియ్యం పంపిణీ, భీమా సేవలు, డిజిటల్ ఇండియా లో భాగంగా అందరికీ అకౌంట్లు, రోడ్లు, రైల్వేల అభివృద్ధి, ఉచిత కరోనా టీకాలు, ఆయుష్మాన్ భారత్, ఆవాస్ యోజన కింద అందరికీ పక్కా ఇండ్లు, ఇంటింటికి కులాయి నీళ్లు, విద్యుత్ వ్యవస్థ బలోపేతం, కిసాన్ సమ్మన్ నిధి, ఫసలు బీమా యోజన, పంటలకు మద్దతు ధరల పెంపు, కాశ్మీర్ 370 ఆర్టికల్ తొలగింపు, ముస్లిం మహిళల రక్షణ కోసం త్రిపుల్ తలాక్ చట్టం, రామ మందిర నిర్మాణం, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్, రక్షణ రంగ బలోపేతము, బలమైన అంతర్జాతీయ సంబంధాలు, ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం కోసం అనేక రకాలైన చట్టాలను తీసుకువచ్చి తద్వారా 2047వ సంవత్సరం వరకు ప్రపంచంలో అగ్రగామి దేశంగా భారత్ ను నిలిపేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మయ్య గౌడ్, శివారెడ్డి, కొమరబండ శ్రీశైలం, బలవంత రెడ్డి, పసుపుల ప్రశాంత్, బోయ అశోక్, మల్చలం మురళి, వంశీకృష్ణ, కురుమయ్య, చంద్రశేఖర్ చారి, సురేష్, సున్నాల అంజయ్య, కార్తీక్ యాదవ్, సిద్దు, రామచంద్రయ్య, రఘునాథ్ రెడ్డి, చంద్రశేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు..

## లోక్ సభ ప్రతిపక్ష నేత మరియు ఆల్ ఇండియ కాంగ్రెస్ పార్టి అధినేత ఎం.పి. శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన సందర్భం

కూకట్ పల్లి నియోజకవర్గం లోని శివనంద రిహబిలిటేషన్ సెంటర్ లో కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు పువ్వాల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు గారు కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, పోలకండ్ల రఘుపతి రెడ్డి, వెంకట్, సాయి, సనోజ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొని కేక్ కట్ చేసి వృద్దులకు వస్త్రాలు, పండ్లు పంపిణి చేసారు ఈ సందర్భంగా తూము వేణు గారు మాట్లాడుతు రాహుల్ గాంధీ గారి తోనే బిసి రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, వర్గీకరణ, తెలంగాణ లో అమౌలవుతున్న సంక్షేమ పథకాలలో రాహుల్ గాంధీ గారి సలహాలే కీలకమని, అలాగే భారత దేశం లో జన గణన తో పాటు కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం రాహుల్ గాంధీ గారి లోకసభ లో చేసిన పోరాటమే అని అన్నారు



## పార్టీ పటిష్టతే ధ్యేయంగా అందరూ కృషి: మాజీ ఎమ్మెల్యే సత్తి

**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**

పార్టీ పటిష్టతే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని వైసిపి అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.వైసిపి మండల స్థాయి పదవుల్లో నూతనంగా నియమితులైన అనపర్తి మండల మహిళ ప్రధాన కార్యదర్శి తేతలి రుక్మిణి, అనపర్తి మండల వాణిజ్య విభాగం అధ్యక్షులుగా సత్తి రాజశేఖర్ రెడ్డిని అనపర్తి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి,కుతుకులూరు ఉప సర్పంచ్ సబ్బెళ్ళ నాగిరెడ్డి, ఎంపిటిసి కొండేటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నేత మండవ రాదేశ్యామ్ జన్మదిన వేడుకలు...

**శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండవ రాదేశ్యామ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్అరోరా కేక్ కట్ మండవ రాదేశ్యామ్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పవన్ కుమార్. రాజశేఖర్ రెడ్డి. శరత్.అనిల్. సత్య ప్రకాష్. నాగేశ్వరావు, లక్ష్మణ్. చిక్కం వంశీ. పాతూరు గోపి. ప్రకాష్. రాజేష్ రాయ్. సాయి శ్రీనివాస్. ప్రకాష్ చౌదరి, ప్రభాకర్. దినేష్. మోజెస్. రావెల్. నాని. సురేష్. రెడ్డి.సురేష్ వర్మ , జ్యూస్ శ్రీను, దేవరాజ్. తదితరులు పాల్గొన్నారు.



## మూసాపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా మూసాపేట్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యువనేత రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, జ్యోతి, రమణ, గోవింద్, శ్రావణ్, కామినేని వాసు, నాగమణి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# విజయనగరంలో పలువురిని కలిసిన "నల్లమిల్లి"

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :**

ఈ నెల 21న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చర్చించారు.గురువారం విజయనగరం మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో చిన్న,మధ్య తరహా పరిశ్రమల శాఖ, ఎస్ఇఆర్పి, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను నియోజకవర్గ పరిశీలకులు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి యోగా దినోత్సవం ఏర్పాట్లు పై చర్చించడం జరిగింది.అనంతరం విజయనగరం పూసపాటి అశోక్ గజపతిరాజు బంగ్లాలో గజపతిరాజు, ఎమ్మెల్యే అదితి వెంకటలక్ష్మి, ఎమ్మెల్సీ పాలకపాటి రఘువర్మను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.





# అర్హులకే ఇండ్లు ఇవ్వండి, తహసిల్దార్, ఎంపీడీవోలకు బిజెపి నాయకుల విజ్ఞప్తి

**కాంగ్రెస్ ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ సరికాదు**

**అర్హులకు ఇండ్లు వచ్చేదాకా బిజెపి పోరాడుతుంది**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య**

ఈరోజు రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్, ఎంపీడీవో గార్లకు ఇందిరమ్మ ఇండ్లలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న చట్ట వ్యతిరేక విధానాలను అరికట్టాలని విజ్ఞాపన పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబాయ్య మాట్లాడుతూ, గూడులేని నిజమైన పేదలకు ఇండ్లు కట్టించాలనే సంకల్పంతో ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు వేలకోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి పంపిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము తమ అనుయాయులకు ఇండ్లు కట్టబెట్టడం సరికాదని అన్నారు. గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించి, వారికే ఇండ్ల కేటాయింపు జరగాలని, అర్హులకు ఇండ్ల కేటాయింపు జరిగే వరకు భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు. ఇండ్ల కేటాయింపులో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని లేనిపక్షంలో ఇట్టి విషయంపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మయ్య గౌడ్, గుండేటి శివారెడ్డి మంగన్నగారి బలవంత రెడ్డి, కొమరమండ శ్రీశైలం, పసుపుల ప్రశాంత్, బోయ అశోక్, మల్చలం మురళి, వంశీకృష్ణ, కురుమయ్య, సున్నాల అంజయ్య, సురేష్, సిద్ధు, ఎల్లయ్య , మహేష్, కార్తీక్ యాదవ్, రామచంద్రయ్య, రఘునాథ్ రెడ్డి, చంద్రశేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు..




# కూకట్పల్లి జేఎన్టీయూహెచ్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం జేఎన్టీయూహెచ్లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావులు హాజరై పండిత్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ జేఏసీ చైర్మన్ బోట్ల బిక్షపతి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు సన్నీ ఇమ్మాయేల్, రాంచరణ్, ఆదర్శ్, సలీమ్, అభిషేక్, నవీణ్ నాయక్, రాహుల్ నాయక్, లక్ష్మణ్, విష్ణు, ప్రకాష్, చక్రీ, భార్గవ్, వేణు, చేతన్, పవణ్ తదితరులు పాల్గొన్నారు.



# రాసమల్లె గూడెం వాసి మారాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రూ. 45 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం**

**చౌకధర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్**

**రూ. 5 లక్షలతో డ్రైనేజీ పనుల ప్రారంభం**

**నాగులపల్లిలో రూ. 35 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం**

దేశానికి గ్రామ సీమలు పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఫరూక్ నగర్ మండలం రాస మల్లె గూడెం, నాగులపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. రూ. 45 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం చౌకధర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్, రూ. 5 లక్షలతో డ్రైనేజీ పనుల ప్రారంభించారు, నాగులపల్లిలో రూ. 35 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గతంలో రేషన్ దుకాణం నాగులపల్లి లో ఉండడంవల్ల ఈ గ్రామస్తులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొనే వారని దాదాపు 200 కుటుంబాలు రేషన్ సామాన్ల కోసం కాలిబాటన నడిచి మూసుకోచ్చేవారని గుర్తు చేశారు. గ్రామస్తులు ఈ సమస్యను తన దృష్టికి తేవడంతో రేషన్ షాపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సిసి రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామని భవిష్యత్తులో ప్రజలకు ఏ అవసరం ఉన్న గ్రామాలకు పెద్దపీట వేస్తామని గ్రామీణుల యోగక్షేమాలను గుర్తిస్తామని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులునత్తి శివ రాములు , గ్రామ కమిటీ అధ్యక్షుడు కరంగుల రాజేష్ రెడ్డి, దనుగుల వెంకటయ్య, చెచిల రాఘవేందర్, చిప్ప ప్రవీణ్, పల్లపు రవి, మెరుగు రవీందర్, ధనుగుల శ్రీను, దానుగుల నరేందర్, గజ్జి వెంకటేష్, చౌల దర్శన్, పిరంగి మల్లేష్, చౌలా జితేందర్, మెరుగు మహేందర్, ఫిరంగి నవీన్, మరియు గ్రామ ప్రజలు అదేవిధంగా నాగులపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నడిమొల్ల రాములు గౌడ్, గడిగేల పాండు గౌడ్, నర్సిమా చారి, అన్నారం నర్సిమా రెడ్డి, బౌరయ్య, స్వామి, సంపత్ కుమార్, ఆంజనేయులు, శివకుమార్, దాస్, నందగోపాల్, గణేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..




# బాలానగర్ డివిజన్లో స్థానిక సమస్యల పరిష్కారం కోసం బండి రమేష్ విస్తృత పర్యటన...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారార్థం విస్తృతంగా పర్యటించారు. బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ ఎన్టీఆర్ నగర్లో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం స్థానికంగా కొత్తగా నిర్మించిన ఈద్గాలో సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక ముస్లింల వినతి మేరకు ఇక్కడ ఈద్గాలో బోరు తవ్వించడం గదులకు నవీకరణ చేయడం జరుగుతుం దన్నారు .స్థానిక బస్తీల్లో రహదారులు, కమ్యూనిటీ హాల్ లేకపోవ డంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు రమేష్ దృష్టికితీసు కురాగా అప్పటికప్పుడే సంబంధిత అధికారు లతో మాట్లాడి రహదారులకు ఎస్టిమేషన్ వేయిం చారు. పనులు త్వరలోనే ప్రారంభిస్తా మన్నారు. అదేవి ధంగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని బండి రమేష్ ఎమ్మార్వో, డిప్యూటీ కమిషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, బాల నరసింహ,పప్పు హుస్సే న్, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్ రెడ్డి, హర్షత్ సోను, జమ్మూ, నరేష్, ఆర్ సురేందర్, సలీం, శంకర్ గౌడ్, అనిల్, వహాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇదా మీ సంస్కారం..!?

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహం**

**వాళ్లు చిల్లరగాళ్ల కన్న అధ్వానం**

**వ్యక్తిగత జీవితాల్లో వచ్చేవారిని ఉరితీయాలి**

**చిల్లరగాళ్ల కన్నా కేటీఆర్ మాటలు దారుణం**

దేశంలో ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రాలను నాశనం చేస్తూ, వ్యక్తిగత జీవితాల్లోకి ప్రవేశించి స్వార్థ రాజకీయాలకు తెరతీసి ప్రజా జీవితాలను భంగం చేస్తున్న వారిని ప్రభుత్వం ఉరితీయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎంతో దుర్మార్గమైనదని ఇదేనా వారి సంస్కారమని ప్రశ్నించారు.దీనిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ జోక్యం చేసుకోబోదని తేల్చి చెప్పారు. చట్టం ప్రకారమే నిందితులు ఎవరైనా ఎంత పెద్ద వారైనా సరే ప్రభుత్వం వదిలిపెట్టబోదని ఎమ్మెల్యే శంకర్ హెచ్చరించారు. తమ ప్రభుత్వానికి ఎవరిపై వ్యక్తిగతంగా కక్ష సాధింపులు ఉండవని ఆయన పేర్కొన్నారు.ఏదైనా చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటారని అన్నారు. ఫోన్ టాపింగ్ అంత దుర్మార్గం మరొకటి ఉండదని ఇది పెద్ద నీచమైన సంస్కృతి అని అన్నారు. ప్రజలు ఎంతో నమ్మి విశ్వాసంతో పార్టీల చేతుల్లో ప్రభుత్వాలను పెడతానని ప్రజలను కాపాడాల్సిన పాలకులే దుర్మార్గులు అయితే ప్రజలకు దిక్కెవరని ఇలాంటి చిల్లర పనులు చేసేవారిని ఉరితీయాలని ఎమ్మెల్యే కరాకండిగా చెప్పారు. రోడ్డుపై ఉండే చిల్లర గాళ్ల కన్నా అధ్వానంగా గత పాలకులు వివరించారని ఇలాంటి నిజమైన దుర్మార్గ సంస్కృతిని ఎవరు ఉపేక్షించబోరని ఎమ్మెల్యే అన్నారు. మనం తప్ప మరొకరు పాలించకూడదన్న శాడిజం, అహంకారంతో ప్రజల ఫోన్లను ట్యాపింగ్ చేసి చివరకు వారు తవ్వుకున్న గోతిలోనే పడ్డారని అన్నారు.



## పదేళ్లు పాలించి ఆ చిల్లర భాష ఏంటి..!?

పదేళ్లు పరిపాలన సాగించి ఇప్పుడు ప్రజలు మెచ్చని విధంగా చిల్లర భాషను వాడడం అవివేకం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేటీఆర్ తీరుపై ధ్వజమెత్తారు. రోడ్లపై చిల్లర గాళ్ళ కన్నా అధ్వానంగా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఘాటుగా విమర్శించారు. చేసిన తప్పులు కప్పిపుచ్చుకునే విధంగా కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడుతున్న చిల్లర భాషను చూస్తే ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. చేసిన తప్పుడు పనులకు ప్రజలు గద్దెను దించి కూర్చోబెడితే ఇంకా అతనిలో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. ఇలాంటి చిల్లర భాషలకు త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు స్వార్థ రాజకీయాలను కక్ష సాధింపులను ప్రోత్సహించదని నిష్పక్షపాతమైన పాలనను కొనసాగుతుందని గుర్తు చేశారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పై దౌర్జన్యం చేసి ఆయన బెడ్ రూమ్ లోకి వెళ్లి మరీ పోలీసులు లాక్కొచ్చారని, ఆ తర్వాత ఎన్నో నిర్బంధాలు జైలు చూపించారని, అదేవిధంగా ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్ల కూడా అదే విధంగా వ్యవహరించారని, ప్రొఫెసర్ కోదండరాం లాంటి వారి ఇండ్ల కిటికీలను తలుపులను పగులగొట్టి మరి పోలీసులు అరాచకం సృష్టించారని, ఇంకా మరెందరో ప్రతిపక్ష విపక్ష నాయకులు కార్యకర్తల పట్ల అక్రమ కేసులు విధించి జైలు పాలు చేశారని కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ విధంగా వ్యవహరించబోరని అన్నారు. తప్పులు చేసిన వారు చట్టపరంగానే శిక్షించబడతారని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి చెన్నయ్య జంగా నరసింహా యాదవ్, మాజీ జెడ్పిటిసి పి వెంకట్రాంరెడ్డి, పురుషోత్తం రెడ్డి శ్రీకాంత్ రెడ్డి బాలరాజ్ గౌడ్ చంద్రశేఖర్ జమ్రుద్ ఖాన్ ఇబ్రహీం మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, బసవమప్ప, జాంగారి రవి, వర్ష ఐటీఐరాజు, కొత్తపేట ఉస్మాన్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# గులాబీ కండువాలేసి బౌ..బౌ అంటే ప్రజావ్యతిరేకత కాదు..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
**అర్హత ప్రకారమే అందరికీ ఇందిర ఇండ్లు**
**రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోండి**
**రాళ్లు రప్పలు భూస్వాములకు రైతు భరోసా ఉండదు..**
**సన్న బియ్యం, ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, ఉచిత బస్సు మరెన్నో సంక్షేమాలు చేపడతాం**

గులాబీ కండువాలు వేసుకుని బౌ బౌ అని మొరిగితే అది ప్రజా వ్యతిరేకత కాదని .. ప్రజలు చాలా తెలివిపరులని ఎప్పుడు ఏం చేయాలో వాళ్లకు తెలుసని ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజా పాలన సంక్షేమం ఆగబోదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. ప్రజలను ఆర్థిక సంపన్నులను చేసేందుకు చేపడుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిరాటకంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో దూర దృష్టితో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల ఫలాలు నిరుపేద ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుతున్నాయని అన్నారు. ఇటీవల కాలంలో ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం నిర్మాణాలు చేపడుతుండడం గ్రామాల్లో ఒక పండగ వాతావరణాన్ని సృష్టించిందని అన్నారు. అర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంట్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, రైతులకు భరోసా, రుణమాఫీ తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా సాగుకు ఉపయోగకరమైన భూములకు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందని స్పష్టం చేశారు. రాళ్లు రప్పలు వందలాది ఎకరాలు ఉన్న కార్పొరేట్ భూములకు భూస్వాములకు రైతు భరోసా ఇవ్వబోదని మరోసారి స్పష్టం చేశారు. షాద్ నగర్ నియోజకవర్గంలో 56,000 మంది రైతులకు 120 గ్రామాల్లో 38 కోట్ల పైసలకు రూపాయలు రైతు భరోసా కింద జమ అయ్యాయని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం ఏ మంచి పని చేసినా కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. మెడలో గులాబీ కండువాలు వేసుకొని బౌ బౌమని అర్చినంత మాత్రాన నిజం నిజం గానే ఉంటుందని అసత్యం కాదని ఎద్దేవా చేశారు. వాస్తవాలను క్షేత్రస్థాయిలో ప్రజలు గమనిస్తారని అన్నారు. రైతందానికి చిత్తశుద్ధితో సేవలు అందిస్తు న్నామని అన్నారు. రుణమాఫీ అంశాల్లో కూడా కొన్ని సాంకేతిక కారణాలు రైతుల కుటుంబ సమస్యల కారణాల వల్ల కొందరికి మాత్రమే రుణమాఫీ చేరలేదని వాటిని కూడా అనేక సందర్భాలు సర్వే చేసి దానిని కూడా ఫైనల్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు కృష్ణారెడ్డి, జంగా నరసింహా యాదవ్, రఘు నాయక్, బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రెడ్డి,అగ్గనుర్ విశ్వం, జమృత్ ఖాన్, ఆగ్గనూర్ బస్వమప్ప, ఇబ్రహీం, మహిళా నేత హర్ష, దంగు శ్రీనివాస్ యాదవ్, జాకరం శేఖర్, అందే మోహన్, సోలిపూర్, శ్రీశైలం గౌడ్, పురుషోత్తం రెడ్డి, మురళి మోహన్ అప్పీ, కొమ్ము కృష్ణ, ఆంజనేయులు, బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, మాధవులు యాదవ్, మసూద్ ఖాన్, ఖాదర్ ఘోరీ, పులి మామిడి రాజేష్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్, మల్లేష్, వెంకట్ రెడ్డి, నల్లమోని శ్రీధర్, ఖదీర్, చిల్క మర్రి రవీందర్ రెడ్డి, గోపాల్ నాయక్ , కొత్త పేట ఉస్మాన్, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, మధుర పూర్ శ్రీనివాస్, జయ ప్రకాష్ జెపి, కొప్పానుర్ ప్రవీణ్ , డాకం మనీష్,జగదీష్, చిన్న, రమేష్, నాగి సాయిలు, బస్వమ, మంగ మధు, మంగ అశోక్, మార్గం రాజేష్, గంగనమొని సత్యయ్య, కత్తి చంద్రశేఖర్ అప్ప, శంకర్, చందూలాల్,మంచిర్యల అశోక్, రోమియో రమేష్, మహబుబ్, మల్లేష్, శంకర్ గౌడ్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు..



# దేశానికి దిక్సూచి రాహుల్ గాంధీ

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కితాబు**
**దేశాన్ని విచ్ఛిన్నకర శక్తులు పాలిస్తున్నాయంటూ విమర్శలు**
**షాద్ నగర్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**
**షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్**

భారతదేశానికి దిక్సూచి ఇలాంటివారు రాహుల్ గాంధీ అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశాన్ని విచ్ఛిన్నకర శక్తులు పాలిస్తున్నాయని కులం పేరిట మతం పేరిట చిచ్చు పెడుతున్నాయని, రాజ్యాంగాన్ని అపహస్యం పాలు చేస్తున్నారని, అదేవిధంగా దేశ సంపదను విచ్ఛిన్నకర శక్తుల చేతిలో పెడుతున్నారని శంకర్ విమర్శించారు. దేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు రాహుల్ గాంధీ వేలాది కిలోమీటర్లు భారత్ జోడోయాత్ర చేపట్టారని దేశానికి ఒక దిక్సూచిగా నిలిచారని ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు. భవిష్యత్తులో భారత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ లాంటి వారు ఎంతో అవసరమని దీనిని ప్రజలు గుర్తించాలన్నారు. భారత్ జూడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పట్టణంలో ఒకరోజు బస చేయడం ఆయన రావడం కార్యకర్తలకు ఎంతో పండగ లాంటిదని ఇది తమకు స్వాతంత్ర సమరం లాంటిదని ఆరోజును ఎమ్మెల్యే శంకర్ జ్ఞాపకం చేసుకున్నారు. రాహుల్ గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలను చేసి ఈ దేశాన్ని కాపాడుకుంటుందని త్యాగాల మయమైన ఈ కుటుంబాన్ని ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. రాహుల్ గాంధీ ఇలాంటి నిస్వార్థపరులైన వారు ఈ దేశాన్ని ఏలితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు కృష్ణారెడ్డి, రఘు నాయక్, బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రెడ్డి,అగ్గనుర్ విశ్వం, జమృత్ ఖాన్, ఆగ్గనూర్ బస్వమప్ప, ఇబ్రహీం, మహిళా నేత హర్ష, దంగు శ్రీనివాస్ యాదవ్, జాకరం శేఖర్, అందే మోహన్, సోలిపూర్, శ్రీశైలం గౌడ్, పురుషోత్తం రెడ్డి, మురళి మోహన్ అప్పీ, కొమ్ము కృష్ణ, ఆంజనేయులు, బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, మాధవులు యాదవ్, మసూద్ ఖాన్, ఖాదర్ ఘోరీ, పులి మామిడి రాజేష్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్, మల్లేష్, వెంకట్ రెడ్డి, నల్లమోని శ్రీధర్, ఖదీర్, చిల్క మర్రి రవీందర్ రెడ్డి, గోపాల్ నాయక్ , కొత్త పేట ఉస్మాన్, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, మధుర పూర్ శ్రీనివాస్, జయ ప్రకాష్ జెపి, కొప్పానుర్ ప్రవీణ్ , డాకం మనీష్,జగదీష్, చిన్న, రమేష్, నాగి సాయిలు, బస్వమ, మంగ మధు, మంగ అశోక్, మార్గం రాజేష్, గంగనమొని సత్యయ్య, కత్తి చంద్రశేఖర్ అప్ప, శంకర్, చందూలాల్,మంచిర్యల అశోక్, రోమియో రమేష్, మహబుబ్, మల్లేష్, శంకర్ గౌడ్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.. %ఖా



# షాద్ నగర్ సిటీ కేబుల్ శివ ఆచూకీ లభ్యం..!

**కర్నూలులో పోలీసుల సహాయంతో శివ కథ సుఖాంతం**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పోలీసుల శాఖకు జర్నలిస్టుల ధన్యవాదాలు**

షాద్ నగర్ సివిఆర్ రిపోర్టర్ కేశంపేట మండలం కొత్తపేటకు చెందిన మామిడి శివ అలియాస్ సిటీ కేబుల్ శివ ఆచూకీ లభ్యమయింది. కేశంపేట మండలం పోలీసుల సహకారంతో రాత్రి ఒంటిగంట సమయంలో కర్నూల్ లో శివ ఆచూకీ లభ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 12వ తేదీన కుటుంబ ఆర్థిక సమస్యల కారణంగా ఇంటి నుండి వెళ్లిపోయిన శివ తను ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు వీడియోలు మెసేజ్లు కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులకు తోటి జర్నలిస్టులకు పెట్టారు. ఈ సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు జర్నలిస్టులు ఆందోళన గురయ్యారు. 12వ తేదీ ఇంటి నుండి వెళ్లిపోయిన శివ ఆచూకీ లభ్యం కాలేదు వరంగల్ కర్నూల్ తదితర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కొందరు తెలిపిన ఆధారాలు లేకపోవడంతో అతని కోసం కుటుంబ సభ్యులు వెతకలేకపోయారు. ముఖ్యంగా వ్యవహారంపై సీనియర్ జర్నలిస్టు కె.పి తదితరు జర్నలిస్టులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకొని ఎలాగైనా శివ ఆచూకీ కనుక్కునే విధంగా పోలీసు శాఖతో మాట్లాడాలని కోరగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏసిపి లక్ష్మీనారాయణ ను ఫోన్ ద్వారా సంప్రదించి శివ ఆచూకీ కనుగోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. వెంటనే ఏసీపీ లక్ష్మీనారాయణ కేశంపేట పోలీసులను అప్రమత్తం చేశారు ఈ నేపథ్యంలో శివ ఆచూకీ కనుక్కుని నేపథ్యంలో రాత్రి కర్నూలులో అతను బస్టాండ్ వద్ద కనిపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే కేశంపేట పోలీసులు శివను అదుపులోకి తీసుకొని కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు జర్నలిస్టులు కె.పి, రంగనాథ్, ఏ6 అప్సర్, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్, ఖాజా సాహేల్, సమీ, ఆంజనేయులు తదితరులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మీడియా తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఫిర్యాదు చేయగానే స్పందించిన ఎసిపి లక్ష్మీనారాయణ అదే విధంగా కేశంపేట సిఐ తదితర సిబ్బందికి మీడియా తరపున ధన్యవాదాలు



# కూకట్పల్లి డివిజన్ అభివృధిపై కార్పొరేటర్, ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి డివిజన్ పరిధిలోగల వివిధ సమస్యల మీద కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైడ్రా అధికారులు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, హైడ్రా అధికారులతో కలిసి సమన్వయ చేసుకుంటూ ప్రజలకి ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు.వివిధ బస్తి నాయకులు వారి కాలనీలలో ఉన్న సమస్యలు వినతి పత్రాల రూపంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులకి ఆ పత్రాలు అందించి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు..తను పుట్టిన ఊరు కూకట్పల్లి అని గత పది ఏండ్ల పాలన సమయంలో ప్రజలకి కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు,సౌకర్యాలు కల్పించమని సమస్యలు పరిష్కారం చేశామని ఇక్కడ ప్రజలకి ఎలాంటి లోటు రాకుండా చూసుకునే బాధ్యత తన మీద ఉంటుందని పెండింగ్ పనులుపూర్తి చేసి ప్రజలకి ఇబ్బంది లేకుండా చేస్తామని కృష్ణారావు తెలిపారు.






# కాంగ్రెస్ నేత బండి రమేష్ ను సన్మానించిన సిపిఐ నాయకులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**


కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను సిపిఐ పార్టీ సత్కరించింది. టిపిసిసి ఉపాధ్యక్షుడిగా బండి రమేష్ నియమితులైన సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గానికి చెంది'న సిపిఐ పార్టీ నాయకులు చారి కృష్ణ ఉమాదేవి తదితరులు గురువారం శ్రీశ్రీ నగర్ లోని పార్టీ కార్యాలయంలో రమేష్ కు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.




# కూకట్పల్లిలో ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృష్ణారావు వినతి పత్రం అందజేత...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గంలోనీ ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ సంబంధిత సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవాలి కోరుతూ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ మనూ చౌదరిని కలిశారు. నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, పలువురు స్థానికులతో కలిసి నూతన కలెక్టర్ మను చౌదరికి అభినందనలు తెలిపారు. అనంతరం డివిజన్ల వారీగా ఆయా కార్పొరేటర్లు స్థానికంగా ఉన్న సమస్యలను వినతి పత్రాల ద్వారా కలెక్టరుకు వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల నూతన భవనాల నిర్మాణం, ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రుల సమస్యలు, ఆరోగ్య ఉప కేంద్రాలలో వసతుల కల్పన, ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇళ్ల క్రమబద్ధీకరణ, జీ వో 58,59 ద్వారా దరఖాస్తు చేసినవారికి క్రమబద్ధీకరణ తదితర అంశాలపై సత్వరం స్పందించాలని కోరారు. అల్లాపూర్ సర్వే నంబర్ 18 లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలంలో తెలుగు మీడియం, ఉర్దూ మీడియం పాఠశాలలు నిర్మించాలని కోరారు. హైదర్ నగర్ గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 145,163 లలో వెలసిన సర్దార్ పటేల్ నగర్ మొదలుకొని ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ వరకు నెలకొన్న ఇళ్ళ నిర్మాణ అనుమతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ కోరారు.సంబంధిత మునిసిపల్ జోనల్ కమిషనర్ తో మాట్లాడి కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సభిహ గౌసుద్దీన్, శిరీష బాబు రావు, మందాడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

దీపికా మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలని నాణ్యమైన విద్యా బోధన విధానము ద్వారానే విద్యార్థులు వారు నిర్దేశించుకున్న లక్ష్యాలకు చేరువైతారని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో దీపిక మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం ఇందిరా డానియల్, జిమ్మి,మాజీ కౌన్సిలర్ బీఎస్ సుధీర్, తుప్పుడు నరసింహ, నరేందర్, దినేష్ సాగర్, శ్రీకాంత్ గౌడ్, సుధీర్, మధు, జిజో జాన్సన్, అజయ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ ఉద్యోగుల బదిలీల పై కలెక్టర్ ప్రశాంతి సమీక్ష

స్థానిక మండలంలో నియమించకూడదనే నిబంధన

**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):**


గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ కార్యదర్శుల బదిలీ ప్రక్రియ పూర్తి హేతుబద్ధత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందుకు సంబంధించి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో పనిచేస్తున్న వారి బదిలీలను కాకినాడ, ఏలూరు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ గత ఐదు ఏళ్ళు నుండి ఒకే చోట పనిచేయుచున్న సచివాలయ ఉద్యోగులను బదలీ చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 న మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. కార్యదర్శుల బదిలీలు, నియామకాలకు సంబంధించిన సూత్రాలు,విధానాలు ఖచ్చితంగా పాటించేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.2025 మే 31 నాటికి గ్రామ/ వార్డు సచివాలయంలో 5 ఏళ్ళు నిరంతరం పనిచేసిన సిబ్బందినీ తప్పనిసరిగా బదిలీ చేస్తారన్నారు. స్థానికులను స్థానిక మండలంలో నియమించకూడదనే నిబంధన ఉన్నట్లు ఆమె తెలిపారు. జూన్ 30 లేదా అంతకు ముందు ఏదైనా ఫిర్యాదు ఉంటే వాటిని పరిష్కరించడం కోసం అభ్యర్ధనను జూన్ 30 లోగా పంపించాలి అని పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఏలూరు జిల్లా, కాకినాడ జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది బదిలీలు చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు.ఈ సమావేశంలో ఇంచార్జీ జాయింట్ కలెక్టర్/ జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంతా మణి,డివిజనల్ అభివృద్ధి అధికారులు. పి వీణా దేవి, ఏ. స్లీవా రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మహమ్మద్ అలీ, డి టి పద్మావతి పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకరపల్లి నాయకులు

**తెలుగు వెలుగు జూన్ 19**

శంకర్పల్లి మున్సిపల్ లోని కాంగ్రెస్ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి నిత్య అవసర సరుకులు ఇవ్వడం జరిగింది పేదల కోసం ఎంతో సహాయం చేసే పార్టీ ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు ఈ ఈ సందర్భంగా శాతా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పేదలకు ప్రజలకుసహాయం చేయడం మంచిదని సూచించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ప్రకాష్ గుప్తా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ కాసేటి మోహన్ మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులు జూలకంటి పాండురంగారెడ్డి నాయకులు రాజేశ్వర్ గౌడ్ ముదిరాజ్ శ్రీనివాస్ రఘునందన్ రెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# మోదీ పాలన రామరాజ్యం.. కాంగ్రెస్ పాలన రాక్షస రాజ్యం..: బీజేపీ నేతలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామంలోని ఎస్సీ కాలనీలో సహితం గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ... నరేంద్ర మోదీ పాలనను రామరాజ్యంతో పోల్చారు. గతంలో, ప్రస్తుతం పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీని రాక్షసుల పాలనగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్టదని, కేవలం దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే తెలుసని విమర్శించారు. దళితుల ఓటు బ్యాంకుతోనే కాంగ్రెస్ ఇన్నాళ్లూ తమ ఆటలు కొనసాగించిందని, అయితే ప్రజలు చైతన్యవంతులు కావడంతో ఇకపై వారి ఆటలు సాగవని బాబయ్య పేర్కొన్నారు. ఇది పాతకాలం కాదని, నయా భారత్ అని, దళిత ఓటు బ్యాంకుపై ఆధారపడిన కాంగ్రెస్‌కు కాలం చెల్లిందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఎంకనోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ... 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ నిరంతరం ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని, అన్ని వర్గాల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని, దళితుల ఓటు బ్యాంకు తప్ప వారి అభివృద్ధి కాంగ్రెస్‌కు పట్టదని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాకే ఎస్సీ సామాజిక వర్గంలో మార్పు వచ్చిందని, గతంలో కాంగ్రెస్ పార్టీ వారిని గుర్తించలేదని అన్నారు. అంబేద్కర్ పేరు ఎత్తే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని వెంకటేష్ ఘాటుగా విమర్శించారు. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని, ఆయనకు భారతరత్న ఎందుకు ఇవ్వలేదని, అంబేద్కర్ ఫోటోను పార్లమెంట్‌లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్ ను రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఓడించిందో ఆ పార్టీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తమ స్వలాభం కోసం ఎన్నో సవరణలు చేసిందని ఆరోపించారు. డబ్బు, మద్యం పంచకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లోకి రావాలని డిమాండ్ చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి ఇవే ఆయుధాలని పేర్కొన్నారు. ప్రజలు బీజేపీ పక్షాన ఉన్నారని, వారిని డబ్బుతో కొనలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అంబేద్కర్ గురించి పాట పాడి అందరినీ ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శివశంకర్, మండల ఉపాధ్యక్షులు కృష్ణ, శ్రీశైలం, యాదగిరి, రమేష్, వెంకటేష్, యాదగిరి గౌడ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19 తెలుగు వెలుగు :**

గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా ఎస్సీ వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై వివిధ శాఖల అధికారులతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కిని వెంకటయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన వాటాలకు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు. దీర్ఘకాలికంగా పేరుకు పోయిన ఎస్సీ ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కు సూచించారు.జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. మూఢనమ్మకాలు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై అదేవిధంగా చట్టాలు అందరికీ సమానమనే విషయాన్ని అందరిలో అవగాహన కలిగేలా కార్యక్ర మాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా కఠోర దీక్షతో పనిచేయాలని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కదోవ పట్టకుండా శ్రద్ధగా పని చేయాలని అధికారులకు ఆయన సూచించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు ,రాజీవ్ యువ వికాస్ లలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీలకు అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.పదోన్నతుల్లో ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , సభ్యులు లక్ష్మీనారాయణ, శంకర్, రాంబాబు నాయక్ లకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మెమొంటోలు అందజేసి సత్కరించారు.ముందుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కొత్తగడి రెసిడెన్సియల్ బాలికల పాఠశాల ను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పోలీస్ వందనం స్వీకరించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా,ఏవైనా సస్యాలున్నాయా అని ఆయన ఆరా తీశారు.వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించి భోజన సదుపాయాల పై ప్రిన్సిపాల్ సాయిలత, డీఎస్సీడిఓ కమలాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, డివిఎంసి సభ్యులు పెండ్యాల అనంతయ్య, గోవింద్ నాయక్, దస్తప్ప, ఎస్.రాజలింగం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. వెంకటరమణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19 తెలుగు వెలుగు**

:వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో సికిల్ సెల్ ఎనీ మియా అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనా కార్యక్రమం 2023 సంవత్సరంలో ప్రధానమంత్రి చే ప్రారంభించ బడింది.సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి సాధారణంగా గిరిజన జనాభాలో అధికంగా కనిపిస్తుంది.ఈ వ్యాధిని 2047 నాటికి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతోఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ప్రస్తుతం దేశంలోని 17 హై ఫోకస్ రాష్ట్రాలలోని 278 జిల్లాలలో ఈ కార్యక్రమం అమలవుతుంది.సికిల్ సెల్ ఎనీమియా అంటే సాధారణంగా రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రంగా మధ్యలో నొక్కబడినట్లుగా ఉంటాయి. కానీ సికిల్ సెల్ ఎనీమియా కలిగిన వారిలో ఎర్ర రక్త కణాలు కొడవలి లేదా చంద్రవంక ఆకారంలో ఉంటాయి. సాధారణంగా ఎర్ర రక్త కణాల జీవితకాలం 90 నుండి 120 రోజులు కానీ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలిగిన వారిలో ఎర్ర రక్త కణాల జీవితకాలం 10 నుండి 20 రోజులు కాబట్టి వీరు రక్తహీనతకు గురి అవుతారని తెలిపారు. కావున సికిల్ సెల్ ఎనీమియా కలిగిన వారిని గుర్తించి తగు చికిత్స చేసినట్లయితే సికిల్ సెల్ ఎనీమియా వలన కలిగే అనర్థాలను తగ్గించవచ్చని తెలిపారు. ముఖ్యంగా మన జిల్లా పరిధిలోని చెంచు ఆదివాసి ప్రజలలో ఈ వ్యాధి గురించి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో వికారాబాద్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామచంద్రయ్య, వివిధ విభాగాల హెచ్ ఓ డి లు, జన్ మన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నిఖిల్, డాక్టర్ రోహిత్, డిప్యూటీ డెమో వి శ్రీనివాసులు, మహేష్ కుమార్ మరియు జిజిహెచ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భావి ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కేక్ కట్‌చేసి మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యాన్ని రాజకీయ సాంస్కృతిక విలువలను కాపాడేందుకు తన జీవితాన్ని అర్పించిన యువనాయకుడు భావి భారత ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల తరపున అగ్రనేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ను పంపిణీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19 తెలుగు వెలుగు :**

వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ పట్టణంలో మండలానికి సంబంధించిన 613 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ ను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ పట్టణానికి చెందిన 359 మంది వికారాబాద్ మండలానికి చెందిన 254 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందజేసిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళ ప్రొసీడింగ్స్ పత్రాలను అందుకుంటున్న అక్కా చెల్లెళ్ళకు నా శుభాకాంక్షలు.దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో పనిచేశారు నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పనిచేస్తుంది. అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నారు.ఇళ్ళు మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలుపెట్టండి ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు అందుతాయి.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ అవుతాయి.నిర్మాణం పూర్తైన వెంటనే బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు వస్తాయి. బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్ధిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో వేస్తారు.కనీసం 400 ఎస్ యఫ్ టీ కి తగ్గకుండా 600 యస్ ఎఫ్ టీ మించకుండా లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలి.ఈ ఏడాది నాలుగు లక్షల యాభై వేల ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్లో 22 వేల 500 కోట్లను కేటాయించారు. విడతల వారిగా రాష్ట్రంలోని పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయి. స్పీకర్ హోదాలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 7000 ఇందిరమ్మ ఇళ్లు వస్తాయి. మన నియోజకవర్గంలో కూడా స్వంత ఇల్లు లేని పేదలందరికి ఏడాదికి కొంతమందికి చొప్పున అందరికి ఇళ్ళను మంజూరు చేయిస్తాను. ఓట్లు వేసిన, వేయనోళ్ళు అనే బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా పేదలకు అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయి.రాష్ట్ర ఆర్ధిక పరిస్థితులు బాగుంటే అందిరికి ఒకేసారి ఇచ్చేవాళ్ళం. కానీ గత ప్రభుత్వం చేసిన 8 లక్షల 20 వేల కోట్ల అప్పులకు మిత్తీలు, అసలు వాయిదాలు కట్టడానికే రాష్ట్ర బడ్జెట్లో సగం పోతుంది. ప్రజలు అర్థం చేసుకోవాలి. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు అంటూ పేదలకు రంగుల కలలు చూపించారు, ఆశలు పెట్టారు తప్పా ఎక్కడా పేదలకు అందివ్వలేదు. అది మాటల ప్రభుత్వం ఇది చేతల ప్రభుత్వం.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థుడు, అప్పులు తీర్చడంతో పాటుగా మేనిఫెస్టోలో పెట్టిన అంశాలతో పాటుగా ఇవ్వని హామీలను కూడా ఇస్తున్నారు.పేదలు తృప్తిగా కడుపు నిండా అన్నం తినాలనే మంచి ఆశయంతో దేశంలోనే మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషర్ షాపుల ద్వారా అందిస్తున్నారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలలో సన్న బియ్యం అన్నం తింటున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం అధికంగా నిధులను కేటాయిస్తుంది. ప్రజా ప్రభుత్వం వచ్చిన గత 18 నెలల లోనే వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు ఖర్చు చేసింది.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే 25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ చేసింది.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు అందరు ఆర్ టీ సి బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారు.200 యూనిట్ల లోపు కరంటు వాడుకునే రాష్ట్రంలోని యాబై లక్షల పేదల కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా కరంటు సరఫరా అవుతున్నది.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచారు.500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నారు.ప్రభుత్వ హాస్టళ్లలోని మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తుంది.పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులది. ప్రభుత్వ ఉద్యోగులు పేదలకు సేవాభావంతో పనిచేయాలి. డ్యూటీ మైండెడ్ కాకుండా పేదల కష్టాలు తొలగించాలనే దృక్పథంతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. రేవంత్ రెడ్డి ది ఫ్రెండ్లీ గవర్నమెంట్, ఉద్యోగులకు ఎల్లప్పుడు తోడుగా ఉంటుంది. ఒక్క ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశారు. గత ప్రభుత్వంలో ఇలాంటి వాతావరణం ఉండేది కాదు.పదేళ్లలో 8లక్షల 20 వేల కోట్ల అప్పులు చేశారు.వానాకాలం పంటల సాగుకు రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంకు అకౌంట్లలో జమ చేస్తున్నారు. నిన్నటి వరకు నాలుగు ఎకరాల వరకు రైతులకు అందాయి. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విదంగా తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతులకు అందుతాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులను మంజూరుచేయిస్తున్నాను. గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో వికారాబాద్ నియోజకవర్గం పదేళ్లు వెనుకకు పోయింది. ఈ అయిదేళ్ళలో అద్భుతంగా అభివృద్ధి చేస్తాను.ప్రతి గ్రామంలో 60 లక్షల నుండి కోటి రూపాయలతో సిసి రోడ్లను వేయించాను. వికారాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉన్న భూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాను. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు అందుతాయి.అనంతగిరి ని పర్యాటకంగా వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ప్రాజెక్టుతో కూడా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి.టివి లలో ఎక్కడ చూసినా కేసీఆర్ కుటుంబ సభ్యులు ముగ్గురే జోరుగా మాట్లాడుతున్నారు.వాళ్ళ మాటలు వింటే మనం మోసపోతాం. పదేళ్లు మోసపోయాం, మరోసారి మోసపోవడానికి సిద్దంగా లేము అని స్పీకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో పెట్రోల్ బంక్ నెలకొల్పటం అభినందనీయం

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**తెలుగు వెలుగు ప్రతినిధి అశ్వరావుపేట**

గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు నెలకొల్పడం అభినందనీయమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ పి పెట్రోల్ బంక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడుతూ ఈ పెట్రోల్ బంక్ ద్వారా జగన్నాధపురం మరియు పరిసర గ్రామాల ప్రజలకు సులభంగా పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వస్తుందన్నారు. రైతులు వాహనదారులకు నాణ్యమైన ఇంధనాన్ని సరఫరా చేసి వారి మన్ననలు పొందాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో పెట్రోల్ బంక్ నెలకొల్పటం అభినందనీయమని స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ మెరిసేనా. పూరి క్షేత్రం మురిసేనా

### జాతీయ నృత్యం ఫోక్ ఫెయిర్ -2025 కు షాద్ నగర్ కళాకారులు..

### కళాకారులు టీవీ రంగయ్య ఆధ్వర్యంలో సత్తా చాటిన స్థానికులు..


### అదరగొట్టిన ముస్తాబవుతున్న శివ మాస్టర్ నృత్య బృందం..

నటనకు ఎల్లలు లేవు.. నాట్యానికి పరిధులు అడ్డు రావు.. తమలో ఉన్న కళను చాటడానికి కళాకారులు ఎంత దూరమైనా వెళతారు.. తమ ప్రతిభను ఆవిష్కరించి అందరినీ అబ్బురపరుస్తారు.. అలా ముందడుగు వేసిన కళాకారులు ఒరిస్సా రాష్ట్రంలోని పూరీ జగన్నాధ క్షేత్రంలో జరిగిన జాతీయ నృత్యోత్సవం ఫోక్ ఫెయిర్ 2025కు హాజరై తమ సత్తా చాట్ ఎందుకు సిద్ధపడుతున్నారు. తమలోని ప్రతిభను చాటేందుకు రాష్ట్రాన్ని దాటిన ఈ బృందం పూరి క్షేత్రంలో జూన్ 16 నుంచి 21 వరకు జాతీయ స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న జాతీయ జానపద నృత్యోత్సవానికి విశ్రాంత ఉపాధ్యాయుడు, ప్రముఖ టీవీ, రంగస్థల కళాకారుడు టీవీ రంగయ్య ఆధ్వర్యంలో కళాకారులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రముఖ కొరియోగ్రాఫర్ శివ మాస్టర్ నృత్య దర్శకత్వంలో లంబాడ డాన్స్ బృందాన్ని ప్రదర్శనకు ఎంపిక చేశారు. ప్రతి రాష్ట్రానికి ఒక నృత్య బృందం చొప్పున అన్ని రాష్ట్రాల నుంచి వివిధ జానపద నృత్య బృందాలు ఐదు రోజులపాటు అక్కడ ప్రదర్శనలు నిర్వహించాయి. భారతీయ సంస్కృతిని, వైభవాన్ని చాటేలా అద్భుతమైన రీతిలో జరగనున్న ఈ సాంస్కృతిక కార్యక్రమానికి తమ ప్రదర్శన ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని నృత్య దర్శకులు శివ అన్నారు. ముఖ్య కళాకారులు శ్రీమతి చిట్టి స్రవంతి, రాజేశ్వరి, గీతాంజలి, రజని, స్వప్న, గీతాంజలి, అనిల్, పెంటయ్య, కృష్ణయ్య ఈ నృత్య ప్రదర్శనలలో పాల్గొంటున్నారు ఈ సందర్భంగా నృత్య ప్రదర్శనకు ఎంపికైన బృందాలను పూరి డీఎస్పి శుద్ధ ప్రసన్న. , రవీందర్ సత్కరించారు. శుక్రవారం ఈ ప్రదర్శన జరగనున్నట్లు కళాకారులు వివరించారు..



# రైతుల బ్యాంకు ఖాతాల్లో “రైతు భరోసా డబ్బులు

### హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ ఎస్సీ సెల్ నేత ఎర్రోళ్ల జగన్



మాట తప్పని.. మడమతిప్పని కాంగ్రెస్ పార్టీ. అని రైతుల ఖాతా లో రైతు భరోసా డబ్బులు హర్షం వ్యక్తం చేస్తున్న ఎర్రోళ్ల జగన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేసిందని రైతులు సంతోషిస్తున్న... అంతేగాక బ్యాంకు నుంచి వచ్చిన మేసేజ్ లకు సంబంధించిన స్క్రీన్ షాట్లను గ్రామాలలోని సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాల విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నదని రైతులు చెబుతున్నారు. రైతుల బాధలు అర్థం చేసుకొని పెట్టుబడి సాయంగా “షాద్ నగర్ నియోజకవర్గంలో 55,925 మంది రైతుల ఖాతాల్లో 37 కోట్ల 80 లక్షల 75 వేల 627 రూపాయలు జమ చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకరన్న” గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్న ఎర్రోళ్ల జగన్

# ఏర్గట్ల మండలం AIBSS నూతన కార్యవర్గం ఏర్పాటు

**తెలుగు వెలుగు ( ఏరగట్ల మండలం) ఎయిర్ గట్లమండల్ నిజామాబాద్ జిల్లా**

ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ ఏర్గట్ల మండల అధ్యక్షుడిగా భూక్య ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గా మాలవత్ భీమా నాయక్, ఉపాధ్యక్షులుగా సంతోష్ నాయక్, భీముడు నాయక్, కోశాధికారి గా రవి నాయక్, ముఖ్య సలహాదారులుగా మూడ్ దయానంద్ నాయక్, జాయింట్ సెక్రటరీ గా బాధవత్ శివ నాయక్ తో పాటు భూక్యా శ్రీనివాస్ నాయక్, మోతిరామ్ నాయక్, భూక్యా శ్రీధర్ నాయక్, భూక్యా గంగాధర్ నాయక్, మంగ్య నాయక్, జగన్ నాయక్, నందు, తిరుపతి నాయక్ లతో పాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. తమను ఎన్నుకున్న తండా వాసులకు, ఎన్నికకు సహకరించిన పెద్దలు భూక్య లక్ష్మణ్ నాయక్ %ూణజు%, చంద్రు నాయక్, బాధవత్ శర్మన్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ బంజారా జాతి ఐక్యత కోసం పాటు పాడుతామని, సేవాలాల్ అడుగు జాడల్లో నడుస్తామని అన్నారు.



# పిల్లల భవిష్యత్తుకు మొదటి మెట్టు అంగన్వాడి

**తెలుగు వెలుగు (ఏర్గట్ల మండలం) ఎయిర్ గట్ల మండలం :**

నిజామాబాద్ జిల్లామన ఊరు - మనబడి అంగన్వాడీ బాట' కార్యక్రమంలో భాగంగా మండల అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సరస్వతి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారులకు అందజేస్తున్న పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్య, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు గురించి తల్లిదండ్రులకు వివరించారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ సౌమ్య, అంగన్వాడీ టీచర్ శారద విద్యార్థుల తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# రౌడీ మూకలను ఏకం చేసే పనిలో జగన్

## భయపెట్టి రాజకీయాలు చేయాలని చూస్తున్నారు

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి,జూన్19(తెలుగు వెలుగు):**



రాష్ట్రంలో రౌడీలను ఏకంచేసి ప్రజల్ని భయపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. రౌడీలను ప్రోత్సహించేలా జగన్ కార్యక్రమాలు ఉన్నాయని పయ్యావుల కేశవ్.. తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రౌడీలను తన వెనక నడవమని జగన్ చెప్తున్నారని.. జగన్ ఎప్పుడూ భయపెట్టి రాజకీయం చెయ్యాలని అనుకుంటారని పయ్యావుల చెప్పారు. 'అధికారంలో ఉన్నప్పుడు హౌస్ అరెస్ట్‌లు చేశారు. అధికారం పోయాక రౌడీలను ఏకం చేస్తున్నారు. రాజును రాజ్యం నుంచి తరిమేస్తే చాణుక్యుడు బందిపో టులను ఏకం చెయ్యి అని సలహా ఇస్తాడు.. ఇప్పుడు అదే సలహాను జగన్ ఫాలో అవుతున్నారు. గంజాయి, బ్లేడ్ బాచ్‌లను జగన్ ప్రోత్సాహిస్తున్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అని ఫ్లెక్సీలు కట్టి, రప్పా..రప్పా నరుకుతాం అంటున్నారు.' అని కేశవ్ తూర్పారబట్టారు. వైఎస్ జగన్ పల్నాడు పర్యటనలో తలెత్తిన పరిణామాలపై మంత్రి పయ్యావుల అమరావతిలో మీడియాతో మాట్లాడారు. జగన్ కోసం వైసీపీ నేతలు, వాళ్లు తయారు చేసిన రౌడీలు పెట్టిన కటౌట్లు ప్రజల్ని భయపెట్టేలా ఉన్నాయన్నారు. నక్సలైట్లను చూసి కలబడి నిలబడిన నాయకుడు చంద్రబాబైతే, రౌడీలను సమీకరించి, కొత్త రౌడీలను తయారు చేసి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల్ని భయపెట్టాలనుకునే వ్యక్తి జగన్ అని పయ్యావుల అన్నారు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శనా? పరామర్శ పర్యటనలో ఇద్దరు చనిపోతే పరామర్శించలేదే అని పయ్యావుల నిలదీశారు. సొంత బాబాయి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని కూడా పయ్యావుల చురకలంటించారు. అరాచక పాలనను ప్రజలు రప్పా రప్పా నరికి ఏడాది అయిందన్న కేశవ్.. 'రప్పా.. రప్పా నరుకుతారట'.!, 'కు.. చెక్కేస్తాం'.. 'తొక్కుకుంటూ పోతాం'.. 'అంతు చూస్తాం..' 'నరుకుతాం నా కొడకల్లారా...' అంటోన్న ఉన్మాదులని నిస్సిగ్గుగా సమర్థించుకుంటున్న జగన్ రెడ్డి, వీటి గురించి ఏమి చెప్తావ్ ? ఇవి కూడా సినిమా డైలాగులు అంటావా ? లేదా మేము ఇలాగే మాట

# ఎన్నికల మేనిఫెస్టోపై చర్చిద్దాం రండి

## జగన్‌కు మాజీమంత్రి గంటా సవాల్

**విశాఖపట్టణం,జూన్19(తెలుగు వెలుగు):**



ఎన్నికల మేనిఫెస్టోపై దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలని మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే 80శాతం పైగా తాము అమలు చేశామని, 80 శాతం హామీలను నెరవేర్చలేదని నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుం టానని అన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసినా... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుం దన్నారు. అయితే, వైసీపీ నాయకులు తప్పుడు పనులు చేస్తున్నారు కాబట్టే రెడ్ బుక్ అంటే భయపడుతున్నారని గంటా శ్రీనివాసరావు కామెంట్స్ చేశారు.జగన్ వ్యవహార శైలి, భాష ఇంకా ఏ మాత్రం మారలేదని, గంగమ్మ జాతర లాంటి డైలాగ్స్ కొడితే.. జగన్ పార్టీ 11 స్థానాలు నుంచి సింగిల్ డిజిట్‌కి పడిపోతుందని అన్నారు. వైసీపీ మునిగిపోయిన పడవ అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే ఋషికొండ భవనాలపై త్వరంలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. యోగ లాంటి మంచి కార్యక్రమాల్లో జగన్ పాల్గొనడని, కూటమి విజయోత్సవాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన వలన వాయిదా పడిందని వివరించారు. ఈ విజయోత్సవాలు ఈ నెల 23న నిర్వహించాలని అనుకుంటున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని, ఇది కచ్చితంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవుతుందని భావిస్తున్నామన్నారు. యోగా నిత్య జీవితంలో భాగం కావాలని సూచించారు. నిత్యం యోగా చేస్తే చాలా వరకు ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని, చరిత్రాత్మక ఘట్టానికి విశాఖ వేదిక అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర కేబినెట్, అధికార యంత్రాంగం విశాఖలో ఉండి యోగ దినోత్సవం ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. యోగ దినోత్సవ వేడుకలలో లక్షలాదిమంది మంది భాగస్వామ్యం అవుతున్నారని, సచివాలయాన్ని యూనిట్ గా తీసుకొని రవాణా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. యోగ దినోత్సవ వేడుకలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు.

# 2కె రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె







**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

ఒలింపిక్ డే సందర్భంగా దమ్మపేట మండలంలోని మందలపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల నుండి ఏపీఆర్ఎస్ పాఠశాల వరకు ప్రత్యేకంగా చేపట్టిన 2కె రన్ కార్యక్రమాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లా డుతూ ఒలింపిక్ డే అంటే కేవలం క్రీడలు ఒక్కటే కాదన్నారు. ఆరోగ్యానికి క్రమశిక్షణకు యువత శారీరకంగా ఫిట్‌గా ఉండేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఔత్సా హికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్రీడా కారులు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, సహా స్థానిక ప్రముఖులు తదిత రులు పాల్గొన్నారు.

# రెవెన్యూ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

## ఉద్యోగులకు ఏ.పి. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపు

**విజయవాడ:తెలుగు వెలుగు**

పౌరులకు పారదర్శకమైన సేవలు అందించడంలో రెవెన్యూ ఉద్యోగులు పోటీప డాలని, శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిం చనున్న రెవెన్యూ దినోత్సవం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని ఏ.పి. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సమగ్రంగా, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేయగలిగితేనే ఈ వేడుకలు సార్థకం అవుతాయని స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖపై ప్రభుత్వం ఉంచిన నమ్మకానికి అనుగు ణంగా పనిచేసి శాఖాపరంగా ఔన్నత్యాన్ని పెంచు దామని పేర్కొన్నారు. రెవెన్యూ డే సాక్షిగా.. ప్రతి రెవెన్యూ ఉద్యోగి పారదర్శకత, జావాబుదారితనమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. రెండు శతాబ్దాల పైబడి రెవెన్యూ శాఖ ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో కీలకపాత్ర వహిస్తోంది. పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి పౌరుడి జీవితంలో అనేక రకాల సేవలను అందించే ప్రధాన శాఖగా రెవెన్యూ శాఖ గుర్తించ బడింది. ఈ ప్రత్యేక రోజును పురస్కరిం చుకుని, రెవెన్యూ శాఖ అధికారుల దైనందిన కార్యాచరణ ప్రజాదరణకు తగిన విధంగా ప్రజా సేవ, పారదర్శకత, బాధ్యతాయుత విధానాలపై నిరంతర కట్టుబడి పనిచేయా లన్నారు. రెవెన్యూ శాఖ ఉద్యోగులు ప్రజాభిముఖ పాలన, సత్వర స్పందన వంటి విలువలనుసరించి పని చేయ్యాలి . ప్రజల సహకారంతోగా ప్రజా హితార్ధ సేవలు అందించాలి. పరస్పర విశ్వాసం కలిగించేందుకు ప్రతి కార్యాచరణల్లో పారదర్శ కతను పాటించడం, పూర్తి బాధ్యతాభావంతో ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కార ప్రయత్నం చేయడం ఎంతో ముఖ్యం అన్నారు. జూన్ 20న రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో ప్రతీ ఒక్క రెవెన్యూ ఉద్యోగి, అధికారి పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. అదే సమయంలో పౌరులకు అందిం చాల్సిన సేవలను ముందస్తుగా, చురుకైన దృష్టితో, బాధ్యతా యుతంగా అందించదానికి ప్రణాళికతో సమర్థవం తంగా పనిచేయాడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు, రెవెన్యూ సిబ్బందికి, తహసీ ల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లకు రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగికి, అధికారికి బొప్పరాజు వెంకటేశ్వర్లు రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# 7295 బస్సులు, 5 లక్షల మంది ప్రజలు

## సచివాలయం యూనిట్‌గా బస్సుల తరలింపు

## 26 కి.మీ. మేర యోగా విన్యాసాలు చేసేలా ఏర్పాట్లు

## యోగాంధ్ర ఏర్పాట్లపై విశాఖలో వరుస సమీక్షలు చేసిన మంత్రి నారాయణ

**విశాఖపట్నం/అమరావతి: తెలుగు వెలుగు**

యోగాంధ్ర కార్యక్రమానికి తరలివచ్చే లక్షలాది మంది ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం పగడ్బందీగా చేపడుతుం దని, సుమారు ఐదు లక్షల మంది ప్రజలు తరలివస్తారని అంచనా ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అధికా రులకు దిశానిర్దేశం చేస్తున్నారు పురపాలక శాఖ మంత్రి నారాయణ. గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు కార్యక్రమం విజయవంతంపై వరుస సమీక్షలు చేశారు. ముందుగా విశాఖపట్నం జిల్లా టీడీపీ కార్యాలయంలో సహచర మంత్రులతో కలిసి పార్టీ నేతలకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఉదయం 6.30 కు కార్యక్రమం ప్రారంభం కానుండటంతో 5.30 గంటలు లోపు ప్రజలంతా వారికి కేటాయించిన కంపార్ట్మెంట్‌లకు చేరుకునేలా చూడాలని 5.45 గంటల తర్వాత ప్రజలను అనుమతించడంలో ఇబ్బందులు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని భద్రతా కారణాల దృష్ట్యా కొంత ముందుగానే ప్రజలను అనుమతిం చాలని తెలిపారు. ఏయూ కన్వెన్షన్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకున్న మంత్రి నారాయణ రవాణా, ఫుడ్ కమిటీలోని సభ్యులతో సమావేశయ్యారు. ఒక్కో సచివాల యాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ప్రజలకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలు, ఆటోలు మొత్తం 7295 బస్సులను ప్రజల కోసం ఏర్పాటు చేసినట్లు మంత్రి నారాయణ చెప్పారు. అయితే బస్సులను ఒకేసారి కాకుండా ట్రాఫిక్‌కు తగినట్లుగా చేరుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడి నుంచే సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు మంత్రి. ఆ తర్వాత



విశాఖపట్నం పోలీస్ కమిషనర్ సంకబ్రత బాగ్చీతో సమావేశమయ్యారు..పెద్ద ఎత్తున బస్సుల్లో ప్రజలు తరలి వస్తుండటంతో తగిన పార్కింగ్ ఏర్పాట్లు, ఒకేసారి బస్సులు వచ్చి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని సీపీ బాగ్చికి సూచించారు. కార్యక్రమానికి హాజరవుతున్న వారికి ఆహారం, తాగునీరు, టాయిలెట్‌ల ఏర్పాటుపైనా అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. మొత్తం 4 వేల టాయిలెట్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. మరోవైపు మంత్రులు కొలుసు పార్థసారథి, కందుల దుర్గేష్, అధికారులతో కలిసి కంపార్ట్మెంట్ ఇంచార్జిల మీటింగ్‌కు మంత్రి నారాయణ హాజరయ్యారు.

# మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

## ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు

## 21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు

**న్యూఢిల్లీ,జూన్19(తెలుగు వెలుగు)**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించ నున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రల్లో పర్యటించనున్నట్లు అధికారి కంగా ప్రధాని కార్యాలయం ప్రకటిం చింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలుపంచు కోనున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు. 21వ తేదీన ఉదయం 6.30గంటలకు యోగా అనంతరం మోదీ ప్రసంగించనున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించే యోగా కార్యక్రమానికి సామాన్య ప్రజలతో కలిసి మోదీ పాల్గొంటారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతారని ప్రధాని కార్యాలయం తెలిపింది.

# అత్తింటి వారి కట్న వేధింపులు

## దుర్గంల చెరువులో దూకి యువతి ఆత్మహత్య

**హైదరాబాద్,జూన్19(తెలుగు వెలుగు):**

నగరంలోని మాదాపూర్ దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్యకు పాల్పడింది. మృతిచెందిన యువతిని సుష్మ (27) గా గుర్తించారు. మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రా బాద్ అడ్డగుట్టలో సుష్మ నివాసముం టోంది. బుధవారం హైటెక్ సిటీలోని ఆఫీస్‌కి పని నిమిత్తం ఆమె వెళ్లింది. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆఫీస్ మేనేజర్‌కు తండ్రి అంజయ్య కాల్ చేశారు. రాత్రి 10.30 గంటలకే ఆమె బయల్దేరినట్లు మేనేజర్ తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాద్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువులో ఓ యువతి మృతదేహం లభ్యమైంది. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది. పోలీసులు ప్రాథమికంగా ఇది ఆత్మహత్యగా అనుమానిస్తున్నారు. బాధితురాలిని సుష్మ (27)గా గుర్తించారు. ఈ రోజు తెల్లవారుఝామున 4 గంటలకు బొట్టు అంజయ్య అనే వ్యక్తి మిస్సింగ్ కంప్లైంట్‌ను మాదాపూర్ పోలీసులకు ఇచ్చారు. 'ఆఫీస్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన సుష్మ తిరిగి రాకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఉదయం 7 గంటలకు దుర్గం చెరువు వద్ద ఒక మృతదేహం కనిపించిందని సమాచారం అందింది. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. అది మిస్సింగ్ అయిన సుష్మదిగా గుర్తించారు. సుష్మ ఈ ఏడాది జనవరి 31న అమృత్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను వివాహం చేసుకుంది. అమృత్ కూడా ఓ ప్రముఖ ఐటీ కంపెనీలో పనిచేస్తున్నాడని పోలీసులు తెలిపారు. సుష్మ తల్లిదండ్రుల ప్రకారం.. పెళ్లి సమయంలో 6 తులాల బంగారం, రూ.5 లక్షల నగదు, బైక్‌ను కట్నంగా ఇచ్చారు. అయినప్పటికీ సుష్మ అత్త, మామలు అదనపు కట్నం కోసం వేధించారని, ఇటీవల ఆమె శారీరకంగా, మానసికంగా తీవ్రంగా బాధపడుతోందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగాలేదని, నేరెడ్‌మేట్‌లోని ఓ హాస్పిటల్‌లో సుష్మను రెండు రోజుల క్రితం వైద్యులకు చూపించినట్లు తల్లిదండ్రులు వెల్లడించారు. అయితే.. బుధవారం ఆమె తిరిగి ఆఫీస్‌కు వెళుతున్నానంటూ ఇంటి నుంచి వెళ్లిపోయింది. కానీ తిరిగి రాలేదని వారు తెలిపారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో, సుష్మ తన అత్తింటి వారు, భర్త నుంచి ఎదుర్కొంటున్న అవమానాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని అనుమానిస్తున్నారు. మాదాపూర్ సీఐ కృష్ణ మోహన్ మీడియాతో మాట్లాడుతూ, 'కేసు నమోదు చేశాం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విచారణ కొనసాగుతోంది' అని తెలిపారు. కుమార్తె కనిపించడం లేదంటూ ఉదయం 4 గంటలకు మాదాపూర్ పీఎస్‌లో అంజయ్య ఫిర్యాదు చేశారు. దుర్గంచెరువులో మృతదేహం తేలియాడు తోందని గురువారం ఉదయం 7 గంటలకు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహం సుష్మదిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# పోలీస్ ఆంక్షల ధిక్కరణ..బారికేడ్ల తొలగింపు

## పోలీసు విధులకు ఆటంకం కలిగించిన అంబటి

## సత్తెనపల్లి రూరల్ పోలీసుల కేసు నమోదు

## రెచ్చగొట్టేలా ప్లకార్డుల ప్రదర్శించిన వారిపైనా కేసు

**గుంటూరు,జూన్19(తెలుగు వెలుగు):**

వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు పై సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా కొర్రపాడు వద్ద అంబటి తన సోదరుడు మురళితో కలిసి పోలీస్ ఆంక్షలను ధిక్కరించారు. బారికేడ్లు తోసేసి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారించిన పోలీసులను కూడా అంబటి నెట్టివేశారు. విధులకు ఆటంకం కలిగించి దాడి చేశారంటూ వివిధ సెక్షన్ల కింద పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. జగన్ బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో వైకాపా కార్యకర్త నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. ఆయన ర్యాలీ గుంటూరు, నల్లపాడు, మేడికొండూరు మీదుగా పల్నాడు జిల్లా వరకు సాగింది. గుంటూరు, పల్నాడు జిల్లాల సరిహద్దు ప్రాంతం కొర్రపాడు శివారులోని ఒక పెట్రోల్ బంకు వద్ద పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటుచేశారు. జగన్ వాహనంతో పాటు మరికొన్ని ముందుకెళ్లగా.. రద్దీని నియంత్రించేందుకు వెనుక ఉన్న వాహనాలను పోలీసులు ఆపారు. మాజీమంత్రి అంబటి రాంబాబు అక్కడికి వచ్చి.. వాహనాలను ఎందుకు ఆపారని, వెంటనే పంపాలని పోలీసులతో వాదనకు దిగారు. వాహనాల సంఖ్య ఎక్కువగా ఉందని, ఏటుకూరు వద్ద ప్రమాదంలో ఓ వ్యక్తి చనిపోయినందున జగన్ కాన్వాయ్‌కు ఇబ్బంది కలగకూడదనే వాహనాల్ని ఆపామని పోలీసులు వివరించినా వినిపించుకోలేదు. పోలీసులతో వాగ్వాదానికి దిగిన అంబటి.. ఓ దశలో తన సోదరుడు మురళితో కలిసి రోడ్డుపై అడ్డుగా పెట్టిన బారికేడ్లు నెట్టేశారు. అడ్డుచెప్పిన పోలీసులపై నోరు పారేసుకుని వారిపైకి దూసుకెళ్లారు. జగన్ రెంటపాళ్ల పర్యటనలో నిబంధనలు ఉల్లంఘించడంపై సత్తెనపల్లి పట్టణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వైకాపా నేత, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సత్తెనపల్లి వైకాపా ఇన్‌ఛార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డితో పాటు మరికొందరిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే వివాదాస్పద ప్లకార్డులు ప్రదర్శించిన వైకాపా కార్యకర్తను పోలీసులు అరెస్టు చేశారు. పల్నాడు జిల్లా రెంటపాళ్లలో జగన్ పర్యటనలో రవితేజ అనే కార్యకర్త వీటిని ప్రదర్శించాడు. దీంతో 88 తాళ్లూరు గ్రామానికి చెందిన అతడిని అరెస్టు చేశారు. సత్తెనపల్లి తెదేపా నాయకులు, తెలుగు మహిళల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నకరికల్లు పోలీసు స్టేషన్‌లో పోలీసులు రవితేజను ప్రశ్నిస్తున్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లె నియోజకవర్గంలోని రెంటపాళ్లకు వెళ్లినప్పుడు వైకాపా శ్రేణులు ప్రజలను భీతావహుల్ని చేసే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలను ప్రదర్శించారు. నినాదాలు చేశారు. జగన్ ఇటీవల రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా వైకాపా శ్రేణులు ఇలాగే చెలరేగిపోతున్నాయి.

# రెడ్‌బుక్ తప్ప పేదలను ఆదుకునే చర్యలేవీ

## ఆడపిల్లల రక్షణకు తీసుకుంటున్న చర్యలు శూన్యం

## చంద్రబాబు తీరుపై మండిపడ్డ జగన్

**అమరావతి,జూన్19(తెలుగు వెలుగు):**

ఎంత సేపు 'రెడ్ బుక్.. రెడ్ బుక్' తప్ప పేదలకు న్యాయం చేయాలనే ఆలోచన కూటమి ప్రభుత్వానికి కనిపించడం లేదని జగన్ పేర్కొన్నారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడారు. రామగిరి మండలం ఏడుకుర్రాకులలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికను 14 మంది టీడీపీ వాళు సామూహిక అత్యాచారాన్ని చేశారు. కనీసం ఫిర్యాదు కూడా ఇవ్వనీయకుండా భయపెట్టింది నిజం కాదా?. తండ్రి లేని ఆ కుటుంబాన్నీ భయపడితే వాళ్లు ఊరు విడిచి వెళ్లింది నిజం కాదా?. ఆ బాలికకు న్యాయం చేసే దమ్ము చంద్రబాబుకు లేదా?. న్యాయం చేయాలనే సిన్సియారిటి ఆయనకు లేదు. అనంతపురం జిల్లాలో ఇంటర్ చదువుతున్న గిరిజన బాలిక కనిపించటం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఆరు రోజుల తర్వాత ఆ పాప శవమై దొరికింది. కుప్పం నియోజకవర్గంలో అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేశారు. ఈ మనిషా ఆడవారి గౌరవం గురించి మాట్లాడేది. ఎంత సేపు రెడ్ బుక్.. రెడ్ బుక్ తప్ప పేదలకు న్యాయం చేయాలనే ఆలోచన ఏది?' అని వైఎస్ జగన్ మండిపడ్డారు. 'ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అన్నాడు.. సూపర్ సెవెన్ అన్నాడు. ప్రతీ కుటుంబంలో మహిళలు తన సొంత కాళ్ల మీద నిలబడాలి. మహిళలు స్వయంగా వాళ్ళ కాళ్ల మీద వాళ్లు నిలబడాలి అని ఆరాట పడ్డాం. మహిళలకు ఎంతో చేసింది ఒక్క వైసీపీ ప్రభుత్వం మాత్రమే. చట్టం చేసి మరీ 50 శాతం పదవులు మహిళలకు ఇచ్చిన ఘనత జగన్‌దని అన్నారు. ఎవరికి మహిళల మీద గౌరవం ఉంది అని అడుగుతున్నా. మంచి చేసినా మాకా.. ఆ ముసుగులో ఇలాంటి పనులు చేసిన ఆయనకా. మహిళలకు అయినా.. పిల్లను ఇచ్చిన మామకు అయినా వెన్నుపోటు పొడవటంతో ఆయనకు ఆయనే సాటి. ఎన్నికల ముందు జగన్ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోవు.. ఇంకా మెరుగైన కార్యక్రమాలు చేపట్టి ముందుకు తీసుకెళ్తా అని చెప్పిన చంద్రబాబు.. చూ మంతర్ అంటూ సూపర్ సిక్స్ మొత్తం చేసేసా అని చెబుతున్నారు. ఎవరైనా సూపర్ సిక్స్ అని అడిగితే నీ నాలుక మందం అని బెదిరిస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఏడాదికి 36 వేలు ఇస్తామని చెప్పారు.. ఎంత ఇచ్చారు. ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదు. 18 ఏళ్లు నిండిన మహిళకు ఆడబిడ్డ నిధి ఇస్తామన్నారు.. 2.10 కోట్ల మంది మహిళలు ఓటర్లుగా ఉన్నారు. 60 ఏళ్లు నిండిన వాళ్లను తీసేస్తే 1.80 కోట్ల మంది ఉన్నారు. ఇప్పుడు మళ్ళీ పీ4 అని కొత్త డ్రామా ఆడుతున్నారు. 1.59 కోట్ల మందికి దీపం గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలి అంటే 4109 కోట్లు ఖర్చు అవుతుంది. దీనికి టికీ ఏడాది బడ్జెట్ కేటాయింపు 860 కోట్లు. మరి చెప్పిన మాటలు మొత్తం మోసం కాదా అని అడుగుతున్నా' అని జగన్ ప్రశ్నించారు. 'మహిళలకు ఉచిత బస్సు అన్నిటికన్నా సులభం. రాష్ట్రంలో మహిళలు మొత్తం ఎదురుచూస్తున్నారు. సంవత్సరం అయ్యింది, పండుగల పేర్లు మారుతున్నాయి. అధ్యయనం కోసం ఎక్కడికో వెళ్ళాల్సిన పనేముంది.. ఆర్టీసీకి డబ్బులు ఇస్తే చాలు. ఎవరికి కావలసిన వాళు అక్కడకు వెళ్ళి చూసి వస్తారు. 50 ఏళ్లకు పెన్షన్ అన్నారు.. రాష్ట్రంలో 20 లక్షల మంది అర్హులు ఉన్నారు. మొదటి సంవత్సరం ఎవరికీ ఇవ్వలేదు.. రెండవ ఏడాది వచ్చింది. ఇచ్చే పెన్షన్లు కూడా తగ్గించేశారు. ఎన్నికల తర్వాత ఐదు లక్షల పెన్షన్లు తీసేసారు. ఒక్కటి కొత్తది ఇవ్వకపోగా ఐదు లక్షల పెన్షన్లు తీసేసారు. ప్రధాని పీఎం కిసాన్తో సంబంధం లేకుండా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేలు ఇస్తా అన్నాడు. గత ఏడాది ఒక్కరికి కూడా రూపాయి ఇవ్వలేదు.. ఇది మోసం కాదా? అని ప్రశ్నించారు. . రాష్ట్రంలో 10,716 కోట్లు ఇవ్వాల్సింది ఎగగొట్టారు. తల్లికి వందనం పేరిట తల్లులకు వంచన చేస్తున్నారు. ప్రతీ విద్యార్థికి ఎలాంటి షరతులు లేకుండా ఒక్కొక్కరికీ 15 వేలు ఇస్తా అన్నాడు. ఆంక్షలు లేవు.. కటింగ్ లు లేవని చెప్పారు. వీళ్ళందరికి ఇవ్వాలంటే 13 వేల కోట్లు కావాలి.. ఇస్తానంటున్నది 8 వేల కోట్లు. దాదాపుగా 30 లక్షల మందికి కోత పడుతుంది' అని జగన్ చెప్పారు.




# భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

## మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

**వాషింగ్టన్,జూన్19(తెలుగు వెలుగు):**

భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్–పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ



అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.

# ముంబైని ముంచెత్తిన భారీ వర్షం

**ముంబయి,జూన్19(తెలుగు వెలుగు):**

మహారాష్ట్ర రాజధాని ముంబయిలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లన్నీ జలమయంగా మారాయి. రోడ్లపై నీరు చేరడంతో వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. భారీ వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఎవరు బయటకు రావడంలేదు. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. బుధవారం సాయంత్రం నుండి ఇప్పటివరకు 200 మి.మీ. వర్షపాతం నమోదైందని వెల్లడించింది. ముంబయి, పరిసర ప్రాంతాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమయితే తప్ప బయటకు రావద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతుండడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రజలు అధికారిక సూచనలను పాటించడంతో పాటు అపోహలకు లోనుకావొద్దని హెచ్చరికలు జారీ చేశారు.



# ప్రియుడితో హోటల్‌లో భార్య శృంగారం

## భర్త రావడంతో గది నుంచి దూకి పారిపోయిన భార్య

**లక్నో,జూన్19(తెలుగు వెలుగు):**

హోటల్ రూమ్‌లో ప్రియుడితో ఉండగా భర్త రావడంతో భార్య భవనం పైనుంచి కిందికి దూకి పారిపోయింది. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బాగ్‌పత్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బడౌత్ పట్టణంలో శోభిత్ అనే వ్యక్తి తన ప్రియురాలుతో కలిసి హోటల్ రూమ్‌కు వచ్చాడు. అదే సమయంలో హోటల్‌కు భర్త రావడంతో భార్య గమనించింది. హోటల్ భవన పైనుంచి దూకి పారిపోయింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భార్య, ఆమె ప్రియుడితో తనకు ప్రాణహాని ఉందని స్థానిక పోలీస్ స్టేషన్‌లో భర్త ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని భార్యకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఈ దంపతులకు 2019లో వివాహం జరగగా ఒక కుమారుడు ఉన్నాడు.

# నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

## రైతులకు మంత్రి తుమ్మల సూచన

**హైదరాబాద్,జూన్19(తెలుగు వెలుగు):**

రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం అందుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతు భరోసా నిధులను విడుదల చేస్తోంది. తాజాగా మరో రూ. 1189.43 కోట్లను విడుదల చేసింది. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన సర్కార్.. గురువారం నాడు మరికొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. అధికారిక సమాచారం ప్రకారం.. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేసింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

## పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు

## కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్

**న్యూఢిల్లీ,జూన్19(తెలుగు వెలుగు):**

బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఇరాన్ అణు స్థావరాలు దెబ్బతిన్నాయా?

## ఇజ్రాయిల్ దాడులతో అణు ప్రమాదం ఉందా

**టెహ్రాన్,జూన్19(తెలుగు వెలుగు):**

ఇరాన్ అణ్వాయుధ ప్రణాళికలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తోంది. ఇప్పటికే దాడుల్లో ఇరాను ముఖ్యులు హతమయ్యారు. ఖొమేనిని కూడా అంతమొందిస్తామని అంటున్నారు. ఇకపోతే పలు యురేనియం శుద్ధి కేంద్రాలను ఐడీఎఫ్ ధ్వంసం చేసింది. అయితే.. అణు బాంబుల తయారీ కోసం టెహ్రాన్‌కు ఉన్న అన్ని వనరులను సమూలంగా నాశనం చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ ప్రాంతాన్ని ఖాళీ చేయాలంటూ ఐడీఎఫ్ పోస్ట్ పెట్టడం గమనార్హం. ఆ తర్వాత కాసేపటికే అక్కడ ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ ప్లాంట్ ఉపగ్రహ చిత్రాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ అక్కడి ప్రజలకు ఐడీఎఫ్ వార్నింగ్ ఇచ్చింది. ఆ రియాక్టర్ సమీపంలోని ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని హెచ్చరించింది. ఈ పోస్ట్ చేసిన కొన్ని గంటలకే అరాక్ హెవీ వాటర్ రియాక్టర్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. అయితే, ప్రస్తుతానికి అక్కడ రేడియేషన్ ప్రమాదం ఏదీ లేదని తెలుస్తోంది. అరాక్ హెవీ వాటర్ రియాక్టర్.. టెహ్రాన్‌కు నైరుతి దిశగా 250 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ హెవీ వాటర్‌ను న్యూక్లియర్ రియాక్టర్లు చల్లబర్చేందుకు ఉపయోగిస్తారు. అయితే ఈ పక్రియలో ప్లూటోనియం ఉప ఉత్పత్తిగా లభిస్తుంది. దీన్ని అణ్వాయుధాల తయారీలోనూ వినియోగిస్తారు. అంటే.. శుద్ధి చేసిన యురేనియం లేకుండానే అణుబాంబును అభివృద్ధి చేసేందుకు ఇరాన్‌కు ఉన్న ప్రత్యామ్నాయ మార్గం ఇది.2015లో ప్రపంచదేశాలతో కలిసి ఇరాన్ అణుఒప్పందంపై సంతకం చేసింది. ఆ ఒప్పందానికి అనుగుణంగానే 2019లో హెవీ వాటర్ రియాక్టర్ సెకండరీ సర్క్యూట్‌ను టెహ్రాన్ ప్రారంభించింది. అప్పట్లో ఈ అరాక్ రియాక్టర్‌ను రీడిజైన్ చేసేందుకు ఇరాన్‌కు బ్రిటన్ సాయం చేసింది. ప్లూటోనియం ఉత్పత్తిని పరిమితం చేసేలా దీన్ని పునర్‌నిర్మించేందుకు సన్నాహాలు జరిగాయి. అయితే, ఇరాన్ మాత్రం దీనికి విరుద్ధంగా ప్లూటోనియం ఉత్పత్తిని పెంచుతున్నట్లు తెలిసింది. సాధారణంగా ఈ కార్యక్రమాలపై ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ఇన్‌స్పెక్టర్ల నిఘా ఉంటుంది. కానీ, ఇరాన్ వీరిపై ఆంక్షలు విధించడంతో.. హెవీ వాటర్ రియాక్టర్ కేంద్రం సామర్థ్యాలపై అంచనాల్లేకుండా పోయాయని ఐఏఈఏ వెల్లడించింది.



# అమెరికా వెళ్లే విద్యార్థులకు వీసోదయం

## వీసా ఇంటర్వ్యూలను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటన

## సోషల్ మీడియా ఖాతాలను పరిశీలిస్తామని వెల్లడి

**వాషింగ్టన్,జూన్19(తెలుగు వెలుగు):**

అమెరికాలో చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇటీవల తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను మళ్లీ ప్రారంభించింది. అయితే, వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా తనిఖీ చేస్తామని వెల్లడించింది. ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ఏడాది మే చివరి వారం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీకి అవసరమైన సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనకు సన్నాహాలు చేస్తున్నామని, అందుకే వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే తాజాగా సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల పక్రియను పునరుద్ధరించింది. ఈ సోషల్ మీడియా వెట్టింగ్‌తో తమ దేశంలోకి వచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తిని పూర్తిగా పరిశీలించేందుకు వీలు లభిస్తుంది. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయనున్నారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొ÷ళ్లెను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారి వల్ల దేశ భద్రతకు ఏ ప్రమాదం లేదని నిర్ధరించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమతమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవేటు సెట్టింగ్స్‌ను మార్చుకుని 'పబ్లిక్' ఆప్షన్ పెట్టుకోవాలి' అని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

# మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

## విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి

## పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య

**న్యూఢిల్లీ,జూన్19(తెలుగు వెలుగు):**



మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

## స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ: తెలుగు వెలుగు**

స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేసే అడుగుల్లో భాగంగా మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందని.. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ ఆకర్ష ఫౌండేషన్, హెల్త్ కేర్, నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, ఎన్‌టీఆర్ జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా తోడైతే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే చిన్నారుల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నామని.. ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజలను కూడా చైతన్యవంతులను చేసేందుకు ఈగెల్ భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ప్రతి విద్యా సంస్థలోనూ ఈగెల్ క్లబ్స్‌తో పాటు క్యాంపస్ అంబాసిడర్లను నియమించడం జరుగుతోందన్నారు. జులై నుంచి ఆరు నెలలు పాటు విస్తృతంగా ర్యాలీలు, వాకథాన్‌లు, సదస్సులు వంటి వాటిని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ) తరహాలో ప్రణాళిక రూపకల్పనకు స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలన్నారు. వినూత్న ప్రచార సామగ్రితో పాటు ప్రత్యేక డాక్యుమెంటరీని కూడా రూపొందించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డా. శంకర్ (ఆకర్ష ఫౌండేషన్), హెల్త్ కేర్ ఎన్జీవో, నవజీవన్ బాల భవన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇరాన్ అధినేత ఖొమేనీ హత్య సాధ్యమేనా?

## ఇజ్రాయిల్ దూకుడను ట్రంప్ అడ్డుకున్నాడా

## ఖొమేనీ తరవాత ఇరాన్ భవిత్యవం ఏమిటి?

**టెహ్రాన్,జూన్19(తెలుగు వెలుగు):**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని హత్య చేయాలన్న ఇజ్రాయెల్ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్డుకున్నట్లుగా ఇటీవల పలు నివేదికలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్ చనిపోయిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ సైతం ఈ వార్తలను తోసిపుచ్చలేదు. సుప్రీం కమాండర్‌కు అనుకోని విధంగా ఏదైనా జరిగితే కొత్తగా బాధ్యతలు ఎవరు స్వీకరిస్తారనే చర్చ జరుగుతున్నది. ఇరాన్ రాజకీయాలు సంక్లిష్టంగా ఉన్నప్పటికీ నిపుణులు మాత్రం ఖమేనీ కుమారుడు అతని తర్వాత సుప్రీం లీడర్‌గా వచ్చేందుకు అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. ఇటీవల 30 మంది ఇరానియన్ నిపుణులతో నిర్వహించిన బీబీసీ పర్షియన్ పోల్‌లో.. అయతుల్లా అలీ ఖమేనీ రెండో తనయుడు మోజ్‌తబా తన తండ్రి బాధ్యతలను చేపడుతాడని విశ్వసిస్తున్నట్లుగా తేలింది. కానీ, ఇరాన్ సొంత వ్యవస్థ అడ్డంకిగా మారే అవకాశం ఉంది. వంశపారంపర్య వారసత్వం ద్వారా అధికారాన్ని బదిలీ చేయాలన్న ఆలోచన 'ఇస్లాం వ్యతిరేకంగా' పేర్కొన్నారు. షాను తొలగించిన అయతుల్లా రుహోల్లా ఖమేనీ.. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది రాచరికం కంటే మెరుగైంది ఏమీ కాదన్నారు. ఈ విషయంలో ఆయన ఆలోచనలు ప్రసంగాలు, ఇతర రచనలను సేకరించిన 21-సంపుటాల సముదాయం సహిఫెయే ఇమామ్ ఖమేనీలో నమోదయ్యాయి. 1989లో ఖమేనీ తర్వాత సుప్రీం నాయకుడిగా మారిన ఖమేనీ.. వంశపారంపర్య పాలన ఇస్లామిక్ వ్యవస్థకు తగదని అన్నారు. ఇరాన్‌లో అయతుల్లా రుహోల్లా ఖమేని చిత్రం ప్రతిచోటా కనిపిస్తుంది. ఇరాన్ కరెన్సీ నోట్లు.. తరగతి గదులు.. ప్రభుత్వ భవనాల్లో ఆయన చిత్రం కనిపిస్తుంది. ఆయన 1979 ఇస్లామిక్ విప్లవానికి నాయకత్వం వహించారు. పాశ్చాత్య దేశాల మద్దతు ఉన్న షాను పదవి నుంచి తొలగించారు. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 1983 నివేదికలో.. ఖమేనీ ప్రభావం లేకుండా ఈ విప్లవం సాధ్యమయ్యేది కాదని పేర్కొంది. మతం-రాజకీయాలు విడదీయ రానివని ఆయన భావించేవారు. ఇస్లాం అంటే రాజకీయాలని ఆయన ఓ సారి వ్యాఖ్యానించారు. ఆయనపై షియా విశ్వాసాల లోతైన ప్రభావం కనిపిస్తుంది. ఆయన తాత సయ్యద్ అహ్మద్ ముసావికి భారత్‌తో సంబంధాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీ పట్టణం ఆయన స్వస్థలం. 1979 ఇస్లామిక్ విప్లవానికి నాయకత్వం వహించిన ఖమేనీ తన తాత అహ్మద్ ఆధ్యాత్మిక మార్గం నుంచే ప్రేరణ పొందారు. అహ్మద్ భారతదేశం నుంచి ఇరాన్‌కు వెళ్లారు. ఖమేనీ ఆ తర్వాత ఇరాన్ దేశ మొదటి సుప్రీం నాయకుడు అయ్యాడు. ఇరాన్‌ను దైవపరిపాలనా రాజ్యంగా మార్చాడు. అహ్మద్ తన భారతీయ మూలాలను ప్రతిబింబించడానికి 'హిందీ' అనే పేరును తన పేరులో కలిపి పెట్టుకున్నాడు. అహ్మద్ 1830లో బారాబంకీని వదిలి వెళ్లాడు. ఆయన తండ్రి దిన్ అలీ షా 1700లో మధ్య ఇరాన్ నుంచి భారతదేశానికి ప్రయాణించాడు. 1800 ప్రాంతంలో జన్మించిన అహ్మద్.. మొఘల్ సామ్రాజ్యం పతనం తర్వాత భారతదేశంలో బ్రిటిష్ నియంత్రణ పెరుగుతున్న సమయంలో లక్నో నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న బారాబంకీ సమీపంలోని కింటూరు గ్రామంలో పెరిగాడు. ఇస్లాంకు పునరుజ్జీవనం అవసరమని.. ముస్లింలు సమాజంలో తమ స్థానాన్ని తిరిగి పొందాలని నమ్మిన ముస్లిం ప్రముఖుల్లో ఒకడు. ఆయన షియా మత గురువు. 1800 ప్రారంభంలో భారతదేశం నుంచి ఇరాక్‌కు బయలుదేరాడు. ఆ సమయంలో పర్షియా పేరుతో పిలువబడ్డాడు. 1830లో నజాఫ్‌లోని అలీ సమాధిని సందర్శించాడు. 1834 నాటికి ఇరానియన్ పట్టణమైన ఖోమిన్‌కు వెళ్లి ఒక ఇల్లు కొనుక్కున్నాడు. అక్కడే కుటుంబాన్ని ప్రారంభించాడు. ఆయన ప్రయాణం తన మతంపై నమ్మకంతో దాన్ని వ్యాప్తి చేయాలనే కోరిక ఉండేది. ఖోమిన్‌లో ఆయన మూడుసార్లు వివాహం చేసుకున్నాడు. ఆయనకు ఐదుగురు సంతానం. వారిలో ఒకరు రుహోల్లా ఖోమినీ తండ్రి మోస్తఫా. ఆయన 1902లో జన్మించాడు. అహ్మద్ హిందీ 1869లో తుదిశ్వాస విడిచారు. ఖమేనీ పుట్టడానికి చాలా కాలం ముందే అహ్మద్ హిందీ మరణించినప్పటికీ.. కుటుంబ విలువలు, విశ్వాసం సుప్రీం లీడర్ ఖమేనీ ద్వారా ఇరాన్ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించాయి.

# జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు

## నిజమేనని తేల్చిన ముగ్గురు సభ్యుల ప్యానెల్

**న్యూఢిల్లీ,జూన్19(తెలుగు వెలుగు):**


జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట నిజమేనని తేలింది. ఇల్లు కాలిన సమయంలో డబ్బుల కట్టలను గుర్తించారు. ఈ క్రమంలో ఇది వాస్తమే అని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధ్రువీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీంకోర్టుకు అందించింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్డులోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. దీనికి ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అక్కడ అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడినుంచి తొలగించడమే దీనికి బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకొని సీజేఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయ పడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజులపాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేటు కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

# తిరుమలలో ఆర్టీసీ ఉచిత బస్సులు

## ప్రారంభించిన టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి

**తిరుమల,జూన్19 (తెలుగు వెలుగు):**

తిరుమలలో శ్రీవారి రథాలకు తోడు ఉచితంగా ఆర్టీసీ బస్సులను నడుపనుంది. భక్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఆయన జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. తిరుమలలో భక్తుల నుంచి ప్రైవేటు వాహనాల వారు అధికంగా డబ్బులు వసూలు చేయడాన్ని అరికట్టేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం.. తిరుమలలో బస్సులను ఉచితంగా నడిపేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషమయన్నారు. ఇందుకు ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఆర్టీసీ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని వెల్లడించారు.



# భారత్ తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ ప్లేయింగ్ లెవన్:

స్టోక్స్ (కెప్టెన్), డకెట్, క్రాలీ, పోప్, రూట్, బ్రూక్, స్మిత్, వోక్స్, టంగ్, కార్స్, బషీర్.

## బెన్ స్టోక్స్ పునరాగమనం

### తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన



ఇండియాతో ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ప్లేయింగ్ లెవన్ ను అనౌన్స్ చేసింది. మ్యాచ్ కు రెండు రోజులు ముందుగానే తుది జట్టును ప్రకటించి, ముందంజలో నిలిచింది. అందరి అంచనాలకు తగినట్లుగానే ఈ తుదిజట్టు ఉండటం విశేషం. ఇక రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ చాలా కాలం తర్వాత పునరాగమనం చేశాడు. అతను రావడంతో జట్టులో సమతూకం వచ్చింది. ఇక జట్టు విషయానికొస్తే ఓపెనర్లుగా విధ్వంసక ప్లేయర్లు జాక్ క్రాలీ, బెన్ డకెట్ ఆడతారు. వీరిద్దరూ ఇటీవల సూపర్ ఫామ్ లో ఉన్నారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన నాలుగు రోజుల టెస్టులో మంచి భాగస్వామ్యాలతో మ్యాచ్ ను మలుపు తిప్పారు. ముఖ్యంగా డకెట్.. అటు వైట్ బాల్ తో పాటు, ఇటు రెడ్ బాల్ తో నూ ఆకట్టుకుంటున్నాడు. క్రాలీ కూడా పెద్ద ఇన్నింగ్స్ ఆడతాడనే తన పేరును నిలబెట్టుకుంటున్నారు. వీరిద్దరూ ఓపెనింగ్ లో మంచి భాగస్వామ్యం అందించాలని టీమ్ మేనేజ్మెంటో కోరుకొంటోంది. నెం.3లో ఒల్లీ పోప్, ఆ తర్వాత వరుసగా మాజీ కెప్టెన్ జో రూట్, హేరీ బ్రూక్, బెన్ స్టోక్స్, జామీ స్మిత్ బరిలోకి దిగుతారు. నిజానికి నెం.3లో ఆర్సీబీ స్టార్ జాకబ్ బెతెల్ కు అవకాశం కల్పించాలని భావించినా, అనుభవానికి పెద్ద పీట వేస్తూ, పోప్ ను ఆడిస్తున్నారు. ఇక నాలుగో నెంబర్లో దిగ్గజ ప్లేయర్ రూట్ ఆడుతున్నాడు. తను కూడా సూపర్ ఫామ్ లో ఉన్నాడు. గతనెలలో జింబాబ్వేపై మంచి ప్రదర్శన కనబర్చాడు. ఆ తర్వాత బ్రూక్ కూడా సత్తా చాటాలని భావిస్తున్నాడు. టెస్టులను కూడా టీ20 తరహాలో ఆడే బ్రూక్.. సొంతగడ్డపై తన పదును చూపించాలని భావిస్తున్నాడు. స్టోక్స్ తిరిగి రావడంతో అటు మిడిలార్డర్ బ్యాటర్ గానూ, ఇటు ఐదో బౌలర్ గానూ సేవలందించగలడు. తన రాక ఇంగ్లాండ్ కి ఎంతో పెద్ద ప్లస్ పాయింట్. ఆ తర్వాత జేమీ స్మిత్ ..వికెట్ కీపర్ బ్యాటర్ గా సేవలందించనున్నాడు. వైట్ బాల్ క్రికెట్లో డకెట్ తో కలిసి ఓపెనింగ్ చేసిన స్మిత్.. టెస్టుల్లో మాత్రం ఏడో స్థానంలో బరిలోకి దిగుతాడు. ఇక ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్ అందుబాటులోకి రావడంతో బ్యాటింగ్ లో డెప్త్ పెరిగింది. గాయం కారణంగా డిసెంబర్ నుంచి ఆటకు దూరమైన వోక్స్ తిరిగి జట్టులోకి వచ్చాడు. పేసర్లుగా బ్రైడెన్ కార్స్, జోష్ట టంగ్ బరిలోకి దిగుతారు. ఇక ఏకైక స్పిన్నర్ గా షోయబ్ బషీర్ ఆడతాడు. గాయాలతో రెగ్యులర్ పేసర్లు జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్ దూరం కావడం ఇంగ్లాండ్ కు కాస్త మైనస్ పాయింట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## గిల్‌క్రిస్ట్ వివాదాస్పద వ్యాఖ్యలు

### మాపణలు చెప్పాలని సోషల్ మీడియాలో డిమాండ్



టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. జైస్వాల్‌ను కుక్కతో పోల్చాడు. ఈ వ్యాఖ్యలపై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జైస్వాల్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. యశస్వి జైస్వాల్ ఆటతీరును కొనియాడుతూ గిల్‌క్రిస్ట్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఐదు టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా వెళ్లిన విషయం తెలిసిందే. శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్ట్‌తో

ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు కూడా తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను ఉద్దేశించి మాట్లాడిన ఆడమ్ గిల్‌క్రిస్ట్.. యశస్వి జైస్వాల్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు.ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు జైస్వాల్ కీలకంగా మారుతాడని, అతను టీమిండియా తదుపరి స్టార్ అని కొనియాడాడు. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా మిచెల్ స్టార్క్‌తో జైస్వాకు జరిగిన మాటల యుద్ధాన్ని ప్రస్తావిస్తూ 'ప్రతీ కుక్కకూ ఓ రోజు వస్తుంది'అనే సామెతను ఉపయోగించాడు. ఓపికగా బ్యాటింగ్ చేయాలి. ఇంగ్లండ్ పర్యటనలో మెరుగ్గా రాణిస్తాడని ఆశిస్తున్నా. ఆస్ట్రేలియా పర్యటనలో స్టార్క్-జైస్వాల్ మధ్య నెలకొన్న వివాదం క్రికెట్ పరంగా మంచిదే. ఆటలో ఇలాంటి ఘటనలు సహజం. ప్రతీ కుక్కకూ ఒక రోజు వస్తుంది. ఆ రోజు జైస్వాల్‌ది. అందుకే ఆ రోజు స్టార్క్‌తో పాటు ఆసీస్‌పై అతను ఆధిపత్యం చెలాయించాడు. ఆ తర్వాతి మ్యాచ్‌ల్లో స్టార్క్ పుంజుకొని యశస్వి జైస్వాల్‌ను ఔట్ చేశాడు. భవిష్యత్తులో జైస్వాల్ మరింత మెరుగవుతాడు. అతని బ్యాటింగ్ మెరుపులే.. అతను ఎంత ప్రతిభావంతుడనే విషయాన్ని తెలియజేస్తాయి.'అని గిల్ క్రిస్ట్ చెప్పుకొచ్చాడు.జైస్వాల్‌పై గిల్ క్రిస్ట్ ప్రశంసల జల్లు కురిపించినా.. 'ప్రతి కుక్కకూ ఒక రోజు వస్తుంది'అనే ప్రతికూల సామెతను ఉపయోగించాడు. ఎందుకంటే ఈ సామెతను సాధారణంగా ఎవరికైనా ఒక్కసారి విజయం దక్కిందని, అది ఎప్పుడూ ఉండదని సూచించడానికి ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే గిల్‌క్రిస్ట్‌పై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నెట్స్‌లో గాయపడిన కరుణ్ నాయర్

తొలి టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలుఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ కరుణ్ నాయర్ నెట్స్‌లో గాయపడినట్లు తెలుస్తోంది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రసిధ్ కృష్ణ వేసిన బంతి కరుణ్ నాయర్‌కు బలంగా తాకినట్లు సమాచారం. దీంతో అతని పక్కటెముకలకు గాయమైందని వార్తలు వస్తున్నాయి. కరుణ్ నాయర్ చివరిసారిగా 2017లో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఈ మధ్య దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన కరుణ్ నాయర్.. సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమిండియా పిలుపును అందుకున్నాడు.కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం కూడా ఉండటంతో సెలెక్టర్లు అతనికి అవకాశం ఇచ్చారు. 2023, 2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తంప్టన్ షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 10 మ్యాచ్‌ల్లో 736 పరుగులు చేశాడు. ఇందులో ఓ కూడా అవకాశం అందుకున్న కరుణ్ నాయర్.. మెరుగైన ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్ పర్యటనలో ఈ సిరీస్‌లో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే.. కరుణ్ నాయర్ ఆడటం కీలకం. ఈ క్రమంలోనే అతని గాయం వార్తలు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## చరిత్ర సృష్టించిన దివ్య దేశ్‌ముఖ్

### బ్లిట్జ్ సెమీఫైనల్స్ లో సంచలన విజయం



భారత యువ గ్రాండ్‌మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ చరిత్రసృష్టించింది. లండన్ వేదికగా జరుగుతున్న ఫిడే వరల్డ్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ టీమ్ ఛాంపియన్‌షిప్ 2025లో సంచలన విజయం సాధించింది. గురువారం జరిగిన బ్లిట్జ్ సెమీఫైనల్స్ రెండో లెగ్‌లో దివ్య దేశ్‌ముఖ్ వరల్డ్ నెంబర్ వన్ మహిళా చెస్ ప్లేయర్ హౌ యిఫాన్(చైనా)ను ఓడించింది. ఈ గెలుపుతో భారత చెస్ చరిత్రలో ఈ ఘనతను అందుకున్న ప్లేయర్‌గా నిలిచింది. మొదటి లెగ్‌లో దివ్య యిఫాన్ చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండవ లెగ్‌లో తెల్ల పావులతో అద్భుత విజయాన్నందుకుంది.ఈ ఛాంపియన్‌షిప్‌లో దివ్య ప్రాతినిధ్యం వహించిన టీమ్ ర్యాపిడ్ విభాగంలో రెండో స్థానంలో.. బ్లిట్జ్ విభాగంలో మూడో స్థానంలో నిలిచింది. వ్యక్తిగతంగా బ్లిట్జ్ ఫార్మాట్‌లో దివ్య ఆడిన ఎనిమిది గేమ్‌లలో ఆరు గెలిచి, ఒక డ్రా చేసుకుని, ఒకే ఒక ఓటమిని చవిచూసింది. హెక్సామైండ్ చెస్ క్లబ్ తరపున దివ్యా పోటీ చేయగా.. హౌ యిఫాన్ డబ్ల్యూఆర్ చెస్ టీమ్ తరపున బరిలోకి దిగింది. తాజా విజయంతో దివ్య దేశ్‌ముఖ్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఎక్స్ వేదికగా దివ్యను అభినందించారు. ఆమె విజయం ధైర్యానికి, పట్టుదలకు నిదర్శనమని, యువ చెస్ క్రీడాకారులకు ప్రేరణనిస్తుందని ట్వీట్ చేశారు. నాగ్‌పూర్‌కు చెందిన దివ్య దేశ్‌ముఖ్, అంతర్జాతీయ మాస్టర్ (IM), ఉమెన్ గ్రాండ్‌మాస్టర్ (WGM) టైటిల్స్ గెలిచింది. ఆమె ఇప్పటికే ఒలింపియాడ్, ఆసియా ఛాంపియన్‌షిప్, వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్స్‌లో పతకాలను సాధించింది.19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్.. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించింది. ఆమె తల్లిదండ్రులు జితేంద్ర దేశ్‌ముఖ్, నమ్రత దేశ్‌ముఖ్‌లు వైద్యులు. చిన్న వయసులోనే చెస్ పట్ల ఆసక్తి కనబరిచిన దివ్య, ఐదేళ్ల వయసులోనే ప్రాక్టీస్ మొదలుపెట్టింది. ఆమె తండ్రి నుంచి చెస్ ఓనమాలు నేర్చుకుంది.2020లో జరిగిన ఫిడే ఆన్‌లైన్ చెస్ ఒలింపియాడ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన భారత జట్టులో దివ్య దేశ్‌ముఖ్ ఓ సభ్యురాలు. 2021లో భారత్ నుంచి 22వ ఉమెన్ గ్రాండ్‌మాస్టర్‌గా గుర్తింపు సాధించింది. 2022లో మహిళల ఇండియన్ చెస్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. 2022 చెస్ ఒలింపియాడ్‌లో వ్యక్తిగత విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించింది. 2023లో కజకిస్తాన్‌లోని అల్మాటిలో జరిగిన ఆసియా మహిళల చెస్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. 2024లో మహిళల అండర్-20 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ను (వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్) గెలుచుకుంది.






మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు. అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబందించిన వార్త వైరల్ అవుతుంది. జూన్ 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు వ్యక్తిగతంగా ఫోన్ చేసి ప్రభాస్‌ను ఆహ్వానించాడట. మరి చూదాం డార్లింగ్ వస్తారో రారో..

# 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్

## ప్రభాస్ వస్తాడా అన్నదే ప్రశ్న




# నేడు కుబేర మూవీ విడుదల


## ఎపిలో టిక్కెట్ల పెంపుపకు అనుమతి

నాగార్జున, ధనుష్, రష్మిక కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.75 వరకూ పెంచుకునే వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తేదీ నుంచి 10 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణలో మాత్రం టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో టికెట్ ధరలు యథాతథంగా ఉండనున్నాయి.ఇక 'కుబేర' మూవీ రన్‌టైమ్ అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. సెన్సార్‌బోర్డు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. బోర్డు సూచనల మేరకు మార్పు చేర్పులు చేసిన తర్వాత 182 నిమిషాల 38 సెకన్ల నిడివితో 'కుబేర' థియేటర్స్‌లో విడుదల కానుంది. అంటే 3 గంటల 2 నిమిషాలకు పైనే మూవీ రన్‌టైమ్ ఉండటం గమనార్హం. ఇప్పటివరకూ అగ్ర కథానాయకులు, భారీ విజువల్ ఎఫెక్ట్స్ కలిగిన చిత్రాలు మాత్రమే 3 గంటలకు పైన ఉన్నాయి. సోషల్ డ్రామా ఈ స్థాయిలో రన్‌టైమ్ కలిగి ఉండటం సినిమా కంటెంట్‌పై టీమ్‌కు ఉన్న నమ్మకాన్ని చెప్పకనే చెబుతోంది. మూడు గంటల పాటు శేఖర్ కమ్ముల ఏం చెప్పబోతున్నారా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే తెలుగు, తమిళ వెర్షన్ రన్‌టైమ్‌లో స్వల్ప మార్పు ఉంది. తెలుగులో ఒక నిమిషం నిడివి తక్కువతో థియేటర్‌లో ప్రదర్శితం కానుంది. ఈ విషయాన్ని స్వయంగా దర్శకుడు శేఖర్ కమ్ముల వెల్లడించారు. సాంకేతికంగా ఏర్పడిన సమస్య కారణంగా అలా కట్ చేయాల్సి వచ్చిందని, ఈ మార్పు కథపరంగా ఎలాంటి ప్రభావం చూపదని తెలిపారు.

## పెద్ది సినిమా నుంచి మరో లుక్ విడుదల

ద

రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది'. ఇప్పటికే భారీ హైప్‌ను సెట్ చేసుకున్న ఈ ప్రాజెక్ట్ లో చాలామంది క్రేజీ స్టార్‌లు భాగమవుతున్నారు. వారిలో ఓటీటీలో సంచలనంగా నిలిచిన 'మిర్జాపూర్' సిరీస్ ఫేమ్.. మున్నా భయ్యా అంటేనే గుర్తుకు వచ్చే దివ్యేంద్ర శర్మ కూడా ఉన్నారు.ఈ సినిమాలో దివ్యేంద్ర శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన రాబట్టింది. తాజాగా మేకర్స్ మున్నా భయ్యా పుట్టినరోజు సందర్భంగా మరో స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో దివ్యేంద్ర క్రికెట్ బాల్ పట్టుకుని మాస్ లుక్‌లో పవర్‌ఫుల్ అవతారంలో కనిపిస్తున్నాడు. కాగా అతను ఈ సినిమాలో 'రామ్ బుజ్జి' అనే పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికి ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతుండగా ఫ్యాన్స్‌లో హైప్ పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.






# నేరుగా ఓటిటిలోకి ఉప్పకప్పరంబు

ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్ . వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తేరకెక్కిన్న సంగతి తెలిసిందే. అని. ఐ. వి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసంత్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై. లి బ్యానర్ పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీతో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించినట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుందట.కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్ తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా..తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తి సురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. కాగా విలేజ్ డ్రాప్ లో పూర్తి ఎంటర్ ట్రైనింగ్ మూవీ గా వస్తున్న ఈ మూవీలో కీర్తి లుక్ మొత్తం మార్చేసింది. చాలా రోజులకు బాబుమోహాన్ మంచి కం బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు. టోటల్ గా ట్రైలర్ మాత్రం కాస్త కన్ఫ్యూజన్ గాను ఇటు ఎంట్టంల్గ÷నింగ్ గాను ఆకట్టుకుంది.




Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690